జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం





# సన్నాఫ్..సజ్జల!

- పోసాని తిట్లపర్వంలో తండ్రీకొడుకులపై కేసుల ఉచ్చు?
- తన తిట్లకు స్క్రిప్టు సజ్జల, వీడియోలను వైరల్ చేసింది సజ్జల భార్గవ అని అంగీకరించిన పోసాని
- తండ్రి సజ్జల పథకం.. కొడుకు సజ్జల అమలు
- జగన్ కుటుంబంలో చీలికలకూ సజ్జలే కారణమంటూ బహిరంగ ఆరోపణలు
- షర్మిలతో జగన్ విబేధాలకు సజ్జల సూత్రధారన్నదే షర్మిల కుటుంబం ఆగ్రహం
- షర్మిల పాదయాత్రతోనే అది మొదలయిందట
- షర్మిలను వైఎస్‌లా చేతులు ఊపవద్దని జగన్ జైల్లో ఉన్నప్పుడే చెప్పారా?
- షర్మిలకు రాజ్యసభ రాకుండా సజ్జలే అడ్డుపడ్డారా?
- అది సజ్జల సలహాలతోనేనన్నది షర్మిల కుటుంబం అనుమానం
- ఇప్పుడు పోసాని అరెస్టుతో చిక్కుల్లో తండ్రీకొడుకులు
- నేడో రేపో అరెస్టు ఖాయమా?







మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

తన తండ్రి కొన్ని భూమి పేపర్లను ఆయన మిత్రుడికి తిరిగి ఇచ్చేసే క్రమంలో దాని లక్ష్యసాధన కోసం హీరో కేరళ వరకూ వెళతాడు. అక్కడి విలన్‌కు దగ్గరయి, అతగాడిలో మార్పు తెచ్చి అనుకున్న సమయానికి ఆయన వద్ద ఉన్న పేపర్లను తీసుకువచ్చి, తన తండ్రి మిత్రుడికి స్వాధీనం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడు. ఇది అప్పట్లో అల్లు అర్జున్ హీరోగా వచ్చిన సన్నాఫ్ సత్యమూర్తి సినిమా కథ.

సీన్ కట్ చేస్తే.. కేరళ మాదిరిగానే బెజవాడలోనూ అలాంటి సీన్! కాకపోతే అక్కడ అల్లు అర్జునయితే, ఇక్కడ సజ్జల భార్గవరెడ్డి. సినిమాల్లో తండ్రి కారెక్టర్ రాజేంద్ర ప్రసాదయితే, బెజవాడలో సజ్జల తండ్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఒరిజినల్ క్యారెక్టర్. ఇందులో సీన్లు, ఫైటింగులూ మినహాయిస్తే కథ అంతా అటు ఇటుగా సేమ్‌టు సేమ్.

సన్నాఫ్ సత్యమూర్తి సినిమాలో అల్లు అర్జున్, తండ్రికి ఇచ్చిన మాట ప్రకారం విలన్లతో యుద్ధం చేసి లక్ష్యం సాధిస్తే.. బెజవాడ సన్నాఫ్ సజ్జల సినిమాలో, సజ్జల భార్గవరెడ్డి తన తండ్రి సజ్జల రామకృష్ణారెడ్డికి ఇచ్చిన మాట ప్రకారం.. జగన్ ప్రత్యర్థులను సోషల్‌మీడియా ద్వారా తిట్టించడంలో సక్సెస్ అయ్యారు. ఇదీ టూకీగా కేరళ సన్నాఫ్ సత్యమూర్తి, బెజవాడ సన్నాఫ్ సజ్జల సినిమాల మధ్య ఉన్న తేడా!

జగన్ జమానాలో సర్కారు సలహాదారు కమ్ వైసీపీ ప్రధాన కార్యదర్శిగా జమిలి బాధ్యతలు పోషించిన సజ్జల రామకృష్ణారెడ్డి, జగన్ ప్రత్యర్థులను సోషల్‌మీడియాలో పోసాని, శ్రీరెడ్డి లాంటి వారి ద్వారా న'బూతో'నా భవిష్యతి

మిగతా.. 2లో

# వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్లే

- కార్యకర్తలను చూస్తే నాకు కొండంత ధైర్యం
- 8 నెలలుగా పాలనలో బిజీ అవ్వడంతో మీతో సమావేశం కాలేకపోయాను...కార్యకర్తలతో సమావేశం సంతోషాన్నిచ్చింది
- ఎన్ని పనులున్నా వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలను కలవడం బాధ్యతగా పెట్టుకుంటా
- పార్టీ ఓడిందంటే నా పాలనలో తప్పుల వల్లకాదు...కార్యకర్తల అసంతృప్తి వల్ల
- వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలుపోసినట్లే... ఈ విషయం నేతలు గుర్తు పెట్టుకోవాలి
- కార్యకర్తలు ప్రాణం పెట్టి శ్రమించడంతో 30 ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరులో టీడీపీ విజయం...ఇక కంచుకోటగా మారుస్తా
- వై నాట్ 175, వైనాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడు ఏమయ్యారు?
- జీడీ నెల్లూరు నియోజకవర్గ నేతలు, కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన శ్రేణుల పేర్లను సమావేశంలో చదవి అభినందించిన సీఎం.
- పార్టీ కార్యక్రమాలు, నేతల పనితీరుపై కార్యకర్తల సమావేశంలో ఓపెన్ డిబేట్

**జీడీ నెల్లూరు,మహానాడు:** 'కార్యకర్తలను చూస్తే నాకు కొండంత ధైర్యం వస్తుంది. 8 నెలలుగా పరిపాలనలో నిమగ్న మయ్యాను. అందుకే పార్టీ శ్రేణులతో సమావేశం కాలేకపోయాను. మళ్లీ కుటుంబ సమానులైన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉంది. 30 ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరు కోటపై టీడీపీ జెండా ఎగురవేశాం. పార్టీ విజయం కోసం కార్యకర్తలు ప్రాణం పెట్టి పనిచేశారు. మీకు నేను పూర్తిగా సహకరిస్తా...ఈ నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా మార్చాలి. తంబళ్లపల్లి, పుంగనూరులో కొంచెం గురితప్పాం తప్ప, జిల్లా అంతటా టీడీపీ జెండా ఎగిరింది. వైనాట్ 175, వైనాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడు ఏమయ్యారు.?

మొన్నటి ఎన్నికల్లో సరిగా చేసుకుని ఉంటే పులివెందులలోనూ మనమే గెలిచేవాళ్లం. పార్టీ స్థాపించిన నాటినుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో



అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. ఈ సారి మనం పగడ్బందీగా వ్యవహరించడంతో ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు గెలిచాం. మిమ్మల్ని, నన్ను ఎన్ని ఇబ్బందుల పెట్టినా ప్రాణాలు పోయినా పర్వాలేదుగాగానీ, వారికి లొంగబోమని పోరాడటంతో 93 శాతం సీట్లు గెలిచాం.' అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. జీడీ నెల్లూరులో పేదల సేవలో కార్యక్రమం అనంతరం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో శనివారం సమావేశమయ్యారు.

### 2004, 2009లో కార్యకర్తల అసంతృప్తి వల్లే ఓడిపోయాం

'దేశంలో ఎక్కడా ఇలాంటి విజయం రాలేదు. దీనికి కారణం 5 ఏళ్ల పాటు ప్రజలు, కార్యకర్తలు నరకం చూడటం. శనివారం వస్తే ఎక్కడ ప్రొక్లెయిన్ వస్తుందో, ఏ నాయకుడు అరెస్టు అవుతారో తెలియ లేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని యంత్రాంగం టీడీపీకి ఉంది. దీనికి నేను చాలా గర్వపడుతున్నా. నేను రుణపడి ఉన్నానంటే

మిగతా.. 2లో

# మామునూరు విమానాశ్రయం కేరళ కొచ్చి తరహాలో ఉండాలి

53

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** వరంగల్ మామునూరు విమానాశ్రయం కేరళ కొచ్చి విమానాశ్రయం తరహాలో ఉండాలని, ప్రతి నిత్యం రాకపోకలతో విమానాశ్రయంలో కార్యకలాపాలు జరిగేలా డిజైన్ రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వరంగల్ నగరానికి విమానాశ్రయం ఎక అసెట్‌గా ప్రతిష్టాత్మకంగా నిర్మాణం ఉండాలని చెప్పారు.

వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన పనులన్నీ వేగంగా జరగాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.

విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ, పెండింగ్ అంశాల వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైన తొందరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి డిజైనింగ్ కు పంపించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతి నెల తనకు ప్రగతి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.

మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా



కృషి చేసిన ముఖ్యమంత్రికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశంలో మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

- కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర అంతా బ్యాగులు మోయడమే
- కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు
- ఒక్క ఏడాదిలోనే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు?
- తెలంగాణను దోచుకుని రాహుల్ గాంధీ అకౌంట్ లో డబ్బులు వేస్తున్నారు.
- కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ నిలుస్తుంది.. గెలుస్తుంది
- చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో సహా పలువురు సర్పంచ్ లు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



# బ్యాగులు మోయవద్దని కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్

**హైదరాబాద్:** బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నా డని ఆరోపించారు. మంచిమైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి

మిగతా.. 2లో



# రాయలసీమలో వలసలకు బ్రేక్!

- ఇదే కూటమి సర్కారు లక్ష్యం
- మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో మంత్రి
- పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్న నారా లోకేష్

**కర్నూలు, మహానాడు:** రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో మంత్రి పర్యటించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి

మిగతా.. 2లో



03

ఏపీలో రాజకీయ పరిస్థితులు దారుణం



03

62 ఏళ్ళ వరకూ 'ఆశా' విధుల్లో ఉండొచ్చు!



03

ప్రతి నియోజకవర్గానికి మోడల్ స్కూల్



# P4 కాన్సెప్ట్..

## చంద్రబాబు ఆలోచన అమలైతే పేదరిక నిర్మూలన

(వాసు)

చంద్రబాబునాయుడు P4 అనే విధానం గురించి ఎన్నికల ముందు నుంచీ చెబుతున్నారు. దీన్ని ఉగాది నుంచి అమల్లోకి తేవాలనుకుంటున్నారు. పీ4 (public philanthropic people participation) అంటే ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ – బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనుకోవచ్చు.

సంపదలో పై వరుసలో ఉన్న కుటుంబాలు సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం ముఖ్య ఉద్దేశమని చంద్రబాబు చెబుతున్నారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో

మిగతా.. 2లో

# రంజాన్ కోసం పరీక్ష టైం టేబుల్ మారుస్తారా?

- టెన్త్ పిల్లలకు ఎందుకీ లంచ్ "పరీక్ష"?
- ఒక వర్గం కోసం మరో వర్గం వారిని ఇబ్బందికి గురిచేయడమేంది?
- ఇదేనా కాంగ్రెస్ మార్క్ సమానత్వం?
- తక్షణమే టెన్త్ పరీక్షల టైం టేబుల్ మార్చండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుండి 3.15 గంటలకు నిర్వ హించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమం జసం కాదు. ఆ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులుసహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయం. ఈ సమయంలో పరీక్షలు నిర్వహించి విద్యా ర్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు.

రంజాన్ సందర్భంగా ముస్లింలకు

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 02, మార్చి 2025 ‖

## P4 కాన్సెప్ట్..
### చంద్రబాబు ఆలోచన అమలైతే పేదరిక నిర్మూలన

**మొదటి పేజీ తరువాయి..**
పీ4 విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటుంబాలకు లబ్ధి పొందుతాయి.

2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూయజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ వెహికల్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు. లబ్దిదారుల ధృవీకరణ పూర్తి అయిన తర్వాత సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫామ్‌లో ఆయా కుటుంబాల వివరాలు పొందుపరుస్తారు. లబ్ధి పొందాల్సిన కుటుంబాలతో సాయం చేసే కుటుంబాలను అనుసంధానించడమే ప్రభుత్వ పాత్రగా ఉంటుంది. ఎక్కడా ప్రభుత్వం నేరుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదు. మ్యాచింగ్, ఎనర్జింగ్, ట్రాకింగ్ వరకే ప్రభుత్వ పాత్ర ఉంటుంది. ఇందులో ఎటువంటి ఒత్తిడి ఉండదు. స్వచ్ఛందంగా ఆయా కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చని చంద్రబాబు చెబుతున్నారు.

ఈ ప్రోగ్రామ్ సక్సెస్ అయితే.. ఏపీలో పేదరికం చాలా వరకూ తగ్గిపోతుందని అంచనా వేస్తున్నారు. ఉన్నతవర్గాలు పేదల అభ్యున్నతికి సహాయపడే కొత్త కాన్సెప్ట్ అవుతుంది.

## రంజాన్ కోసం పరీక్ష టైం టేబుల్ మారుస్తారా?

**మొదటి పేజీ తరువాయి..**
సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయి. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు కరెక్ట్? ఒక వర్గం వారిని మెప్పించేందుకు యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా?

తబ్లిగీ జమాతే వంటి విదేశాల్లో నిషేధిత సంస్థ మన రాష్ట్రంలో సభలు నిర్వహించుకుంటే ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారు. రంజాన్‌కు డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. రంజాన్^ు బహుమతులు అందిస్తారు. మక్కా వెళ్లేందుకు ఉచిత వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. కానీ అయ్యప్ప, భవానీ, హనుమాన్ భక్తులకు మాత్రం ఎలాంటి మినహాయింపులూ ఇవ్వడం లేదు. హిందూ పండుగలకు ప్రత్యేక నిధులూ కేటాయించరు. పైగా నిబంధనల పేరుతో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఇదేనా సమానత్వమంటే? హిందువులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకనా? కాంగ్రెస్ తీరు తీవ్ర అభ్యంతరకరం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలి. విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్ ను మార్చాలని కోరుతున్నాం.

## రాయలసీమలో వలసలకు బ్రేక్!

**మొదటి పేజీ తరువాయి..**
గురువైభవోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మార్చి 1వ తేదీ శనివారం నుంచి ఆరు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. 6వ తేదీ శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాన్ని అధిష్టించిన పరమ పవిత్ర





రోజును పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 404వ పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు పొందారు.




ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ రాఘవేంద్రస్వామి. రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలి. ఇందుకోసం అహర్నిశలు కృషిచేస్తాం. రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం. వర్షాలు బాగా కురవాలని కోరుకుంటున్నాను. ప్రజలు, దేవుని ఆశీస్సులు మాకు ఉండాలని అన్నారు. పట్టాభిషేక మహోత్సవం అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వారు మంత్రి లోకేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మాంచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు.

### రథోత్సవంలో లోకేష్

పట్టాభిషేక మహోత్సవం అనంతరం ఆలయంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, అశేష భక్త జనసందోహం మధ్య రథాన్ని లాగారు. శ్రీ రాఘవేంద్రస్వామి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి ఉపకారం చేస్తే
# పాముకు పాలు పోసినట్లే

**మొదటి పేజీ తరువాయి..**
అది పార్టీ కార్యకర్తలకే. అందుకే మీ రుణం తీర్చుకుంటానని చెప్తున్నా. ఇందుకు మీ సహకారం కూడా అవసరం. 2004, 2019లో పార్టీని నేనే ఓడించుకున్నాం.

రాష్ట్రాన్ని బాగు చేయాలని, ప్రజల తలరాతలు మార్చాలని మిమ్మల్ని పట్టించుకోకుండా పని చేశా. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలబెట్టా. 2004లో ఓడిపోయాక అధికారంలోకి రావడానికి 10 ఏళ్లు పట్టింది. మళ్లీ 2014లో చాలా సమస్యలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో పార్టీని కాపాడుకోవడం చారిత్రాత్మక అవసరం. కానీ సమైక్య ముసుగులో వైసీపీ విభజన కోరుకుంది. అయినా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మనల్ని గెలిపించారు.

2014-2019 మధ్య అవిశ్రాంతంగా పనిచేసి 13.5 గ్రోత్‌రేట్ సాధించాం. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందంటే దానికి కారణం ప్రజలకు మంచి చేయకపోవడం వల్ల కాదు...కార్యకర్తల్లో అసంతృప్తి వల్లే. మీలో అనువణువు పసుపు రక్తం తప్ప మరొకటి ఉండదు. మీతో నేను మాట్లాడకుంటా ఉంటే మీరు కూడా నాపై అసంతృప్తిలో ఉంటారు. అందుకే కార్యకర్తల కోసం సమావేశం ఏర్పాటు చేశాను.' అని అన్నారు.

### నాకు, కార్యకర్తలకు మధ్య దూరం ఉండదు

'మునుపు ఎన్నికలయ్యాక కేడర్ కోసం ఆలోచించలేకపోయాం. కానీ ఈ సారి కార్యకర్తలకు, నాకు గ్యాప్ ఉండదు. పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు, నేతలతో సమావేశమవుతా. పొలిటికల్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. పంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కమిటీ, అనుబంధ కమిటీలు ఉన్నాయి. ఎన్నికల్లో గెలవడానికి కొత్తగా క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయిలను తీసుకొచ్చాం. సోషల్ రీ ఇంజనీరింగ్ వల్ల ఘన విజయం సాధించాం. జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. టీడీపీకి ప్రత్యేకమైన ఓటు బ్యాంక్ ఉంది.

పార్టీలో ఉండే సీనియారిటీని కూడా అందరూ గుర్తుంచుకోవాలి. పార్టీ కోసం ఎప్పటి నుంచో పనిచేసి ఆస్తులను పోగొట్టుకున్నవాళ్లు ఉన్నారు. పార్టీకి మరింత యువత బలం కావాలి. మొన్నటి ఎన్నికల్లో



ఎక్కువ మంది యువతకు ప్రాధాన్యత ఇచ్చాం. 120 మంది ఓటర్ల కోసం కొత్తగా తీసుకొచ్చిన కుటుంబ సాధికార సారథిగా నేను కూడా ఉంటాను. పదవుల నియామకాల్లో పార్టీకి సేవ చేసిన వారికే ప్రాధాన్యం ఉంటుంది. ప్రజలు, కార్యకర్తల ఎంపిక మేరకే ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపిక చేశాను.

ప్రతి 6 నెలలకు ఒకసారి కూడా ఎమ్మెల్యే, ఎంపీ గురించి మీ నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటున్నాను. ప్రభుత్వంలో ఉన్న మనం ప్రజల కోసం ఏం చేస్తున్నామో చెప్పడానికి కూడా సోషల్ మీడియా ఒక ఆయుధం...ప్రజలకు సమాచారం త్వరగా చేరవేయడంలో కీలకంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి.' అని సూచించారు.

### ఎమ్మెల్యేలు, ఎంపీలు కార్యకర్తల సమస్యలు తీర్చాలి

ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలతో అనుసంధానం కావడంతో పాటు కేడర్‌కు అందుబాటులో ఉండాలి..సమస్యలు పరిష్కరించాలి. జనసేన, బీజేపీలతో సమన్వయంతో ముందుకెళ్లాలి. నియోజకవర్గాల్లో ఉద్యోగ మేళాలు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. వైసీపీ నేతలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపకారం చేసే పరిస్థితి ఉండకూడదు. ఈ



విషయం నేతలకు నేరుగా, గట్టిగా చెప్తున్నా. వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్లే.

శ్రేణులు కూడా ఒక్కొక్కరు ఒకరి ఇష్టం ప్రకారం కాకుండా నాయకత్వం కింద పనిచేయాలి. నా దృష్టిలో మాటలు చెప్పే వారు కాదు...ఓట్లు సంపాదించేవారే అసలైన విజేతలు. నన్ను పొడిగితే మీకు వచ్చేదేమీ ఉండుద. మీరు మంచిపనులు చేస్తే మన ప్రభుత్వం వస్తుంది. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు వన్ టైంగా చూసుకోవద్దు. మీరు రాజకీయాల్లో ఉన్నన్నాళ్లు ప్రజాప్రతినిధులుగా ఉండాలి.

నాకు ఎన్నిపనులున్నా ఎక్కడికెళ్లినా కార్యకర్తలను కలవడం బాధ్యతగా పెట్టుకుంటా. మీకు నేను గౌరవం ఇవ్వడమే కాదు. అవసరమైతే కొరడా తీసుకుంటాను. మారకపోతే వేటు తప్పదు.. అది కూడా త్వరలో చేసి చూపిస్తాను. మీతో 45 సంవత్సరాలు అనుబంధం ఉంది. అది శాశ్వతంగా ఉండాలి. మొన్నటి ఎన్నికల్లో నా మిత్రులను కూడా పక్కనబెట్టా. అవసరమైతే మీతో కలిసి టీ తాగుతా, భోజనం చేస్తానని చెప్పాగానీ, పార్టీని త్యాగం చేయనని స్పష్టంగా చెప్పా.

## బ్యాగులు మోయవద్దని కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్

**మొదటి పేజీ తరువాయి..**
పని చేయలేదు కాబట్టే, ఎవరూ మైక్‌లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు కేటీఆర్.

చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో పాటు సుమారు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, తెలంగాణలో రేవంత్ రెడ్డిని తిట్టని వ్యక్తి లేరన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో విధ్వంసం, అరాచకాలతో కుప్పకూలిందన్నారు కేటీఆర్. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరం" అన్నారు కేటీఆర్.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మాట్లాడుతూ, "కేసీఆర్ హయాంలో 90% పనులు పూర్తయ్యాయి. కేవలం 10% పనులు చేస్తే చేవెళ్లకు నీళ్లు వస్తాయి. కానీ రేవంత్ రెడ్డి అలా చేయడం లేదు. కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అసూయతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మూసి సుందరీకరణ కోసం రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసి కమిషన్లు దండుకొని, కాంగ్రెస్ అధిష్ఠానానికి పంపి తన పదవి కాపాడుకోవాలని చూస్తున్నారు" అని విమర్శించారు.

"కేసీఆర్ నాయకత్వంలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' అన్న తెలంగాణ ఉద్యమ నినాదం సాకారమైంది. ఇంటింటికి మంచినీళ్లు, పొలాలకు సాగునీరు తెచ్చాము. కాళేశ్వరం తో పాటు మిగతా సాగునీటి పథకాలతో వరి ఉత్పత్తిలో దేశంలో నంబర్ వన్‌గా తెలంగాణ నిలిచింది. పదేళ్లలో తలసరి ఆదాయంలో భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిపాము. రైతుబంధు, రుణమాఫీ ద్వారా లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసాము. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 24 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు సృష్టించాము" అని కేటీఆర్ గుర్తు చేశారు.

కానీ రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు పాతాళంలోకి, నిధులు ఢిల్లీకి వెళ్తున్నాయి. రైతులకు రుణమాఫీ లేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. ఒక్క సంవత్సరంలో రూ.1,50,000 కోట్ల అప్పు చేసి, ఒక్క కొత్త పథకం కూడా ప్రారంభించలేదు. 450 మంది రైతులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు" అని కేటీఆర్ ఆరోపించారు.

రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.



విజయవాడ ఓల్డ్ లయోలా కాలేజీ పూర్వ విద్యార్థులు హైదరాబాదులోని ఓ కార్యక్రమంలో కలిసిన అపురూప దృశ్యం చిత్రంలో డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు హైడ్రా చీఫ్ రంగనాథ్ తదితరులు

# సన్నాఫ్..సజ్జల!

**మొదటి పేజీ తరువాయి..**
అన్నట్లు తిట్టించిన సజ్జల తనయుడు, వైసీపీ సోషల్‌మీడియా సారథి సజ్జల భార్గవరెడ్డి.. ఇప్పుడు జమిలిగా జైలు కష్టాలు ఎదుర్కోనుండటం చర్చనీయాంశమయింది. అప్పట్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను మరగుజ్జులను చేసి సర్వం తానై పాలన నడిపిన సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన తనయుడు భార్గవరెడ్డి.. ఇప్పుడు తాము పెంచి పోషించిన పోసాని అనే వెకిలిరాజా ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో అరెస్టయ్యే ప్రమాదంలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఆ మేరకు పోలీసులు చర్యల కొరడా ఝుళిపించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుటుంబాన్ని అసభ్య పదజాలంతో దూషించారన్న జనసేన నేత ఫిర్యాదుపై పోసానిని అరెస్టు చేసిన పోలీసులు, ఆయనను కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆయనకు 14 రోజులపాటు రిమాండ్ విధించింది. ఈ క్రమంలో పోసానిని విచారించిన పోలీసులకు.. నాటి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన స్క్రిప్టు ప్రకారమే తాను పవన్, చిరంజీవి, చంద్రబాబు కుటుంబాలను దూషించానే తప్ప, తన తెలివితేటలతో సొంతంగా తిట్టిందేమీలేదని పోసాని పూసగుచ్చినట్లు వెల్లడించారు. అదే ఇప్పుడు తండ్రీకొడుకులను అరెస్టు చేసే బ్రహ్మాస్త్రంగా మారింది. దానితో ఇప్పుడు సహజంగా అందరి చూపు సన్నాఫ్ సజ్జల, తండ్రి సజ్జలవైపే నిలిచింది.

ముద్దాయి పోసాని ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసులు ఇప్పుడు సజ్జల, ఆయన తనయుడిని అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పోసాని ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే.. వారిపై సెక్షన్ 49, సెక్షన్ 61 ఇన్ బిఎన్ఎస్, ఐటి యాక్ట్ 66ఏ ప్రకారం సజ్జల, ఆయన తనయుడిని అరెస్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గతంలో నిందితుడిని 60 రోజులలో కస్టడీలోకి తీసుకునే వెసులుబాటు ఉండేది. ఇప్పుడు చట్టాలు మారిన నేపథ్యంలో, దానికి కాలపరిమితి అంటూ ఏమీ లేదు. కేసు విచారణ మధ్యలో ఎప్పుడైనా అరెస్టు కోరవచ్చని న్యాయనిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఆ మేరకు పోలీసులు తండ్రీకొడుకులపై ఉచ్చు బిగించే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం.




నిజానికి జగన్ జమానాలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినే త పవన్ కుటుంబ సభ్యులతోపాటు టీడీపీ అగ్రనేతలపై సోషల్ మీడియా ద్వారా బురదచల్లడంలో సన్నాఫ్ సజ్జల సక్సెస్ అయ్యారు. రఘురామకృష్ణంరాజు, అయ్యన్నపాత్రుడు, దేవినేని ఉమ, అచ్చెన్నాయుడు, అనూరాధ, వంగలపూడి అనితను.. బీజేపీలో ఉన్న కన్నా లక్ష్మీనారాయణ, పురందేశ్వరి, సుజనాచౌదరి, సీఎం రమేష్‌ను.. సన్నాఫ్ సజ్జల ఆధ్వర్యంలోని సోషల్‌మీడియా దళాలు లక్ష్యంగా చేసుకుని, తిట్టిపోసే బూతుల ఎపిసోడ్ ఐదేళ్లు విజయవంతంగా నడిచింది.

తన ప్రత్యర్థులను తిట్టిపోయడంలో, చురుకుదనం చూపిస్తున్న సన్నాఫ్ సజ్జల ప్రతిభకు ముచ్చటపడ్డ జగన్.. పార్టీ సోషల్‌మీడియా పగ్గాలు ఆయన చేతికే అందించారు. దానితో సజ్జల స్క్రిప్టును వైసీపేయులు ప్రెస్‌మీట్లలో చదవడం, దానిని సన్నాఫ్ సజ్జల సోషల్‌మీడియాలో వైరల్ చేయించడం అనే బూతుల యజ్ఞాన్ని నిర్విఘ్నంగా నిర్వహించి, జగనన్న పెదవులపై చిరునవ్వులు చిందించారు.

నిజానికి జగన్ అధికారంలో ఉన్నప్పుడే, టీడీపీ నేతలు సన్నాఫ్ సజ్జలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. జగన్‌ను విమర్శించే టీడీపీ మహిళా నేతలను సైతం భార్గవ విడిచిపెట్టలేదు. వారిపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఎవరైతే టీడీపీలో చురుకుగా ఉంటూ వైసీపీపై విరుచుకుపడుతున్నారో వారిని గుర్తించి, తిట్టించే స్క్రిప్టు తన పార్టీ నేతలకు పంపించడం సజ్జల బాధ్యతయితే.. పేటీఎం దళాలలతో వారిని తిట్టించి, సోషల్ మీడియాలో వైరల్ చేయించడం సన్నాఫ్ సజ్జల బాధ్యత. ఇలా టీడీపీ నేతలను సోషల్‌మీడియా ద్వారా భ్రష్టు పట్టించడంలో సన్నాఫ్ సజ్జల సక్సెస్ అయి, జగన్ మెప్పు పొందారు.

చివరకు సజ్జల అండ్ సన్.. జగన్ చెల్లి షర్మిల, తల్లి విజయమ్మను కూడా విడిచిపెట్టకపోవడమే ఆశ్చర్య. జగన్‌తో విబేధించి, కాంగ్రెస్‌లో చేరి పీసీసీ అధ్యక్షురాలయిన షర్మిలారెడ్డి, ఆమెతో ఉన్న తల్లి విజయమ్మను సోషల్‌మీడియాలో దారుణంగా తిట్టిపోయించిన ధైర్యం, సజ్జల అండ్ సన్‌దేనంటున్నారు. షర్మిలను వ్యక్తిత్వ హననానికి గురిచేసి, అసలు ఆమె వైఎస్‌కే పుట్టలేదంటూ విజయమ్మ పైనే అనుమానం రేపిన ఘనత, భార్గవ ఆధ్వర్యంలోని సోషల్‌మీడియా బృందాలదేనన్నది షర్మిల కుటుంబ ఆగ్రహం.

సొంత చెల్లెమ్మ కేరక్టర్‌ను దారుణంగా అవమానించి, తల్లినీ తిట్టిపోస్తున్న వైసీపీ సోషల్‌మీడియా బృందాలను జగన్ నివారించలేదంటే, ఆయన సన్నాఫ్ సజ్జలకు ఏ స్థాయిలో స్వేచ్ఛ ఇచ్చారో స్పష్టమవుతోందన్న వ్యాఖ్యలు అప్పుడే వినిపించాయి. నిజానికి జగన్ అనుమతి-ఆదేశాలు లేపోతే సజ్జల అండ్ సన్ షర్మిల-విజయమ్మను తిట్టించే సాహసం చేయరని, షర్మిల కుటుంబసభ్యులు ఆనాడే అనుమానించారు.

అసలు జగన్ అక్రమాస్తుల కేసులో జైల్లో ఉన్నప్పుడే సజ్జల.. వైఎస్ కుటుంబంలో విబేధాలు సృష్టించారని షర్మిల కుటుంబసభ్యులు ఇప్పటికీ చెబుతుంటారు. భారతి కోరిక మేరకు షర్మిల పాదయాత్రకు బయలుదేరిన తర్వాత, ఆమె పాదయాత్రకు అపూర్వ స్పందన లభించిన విషయం తెలిసిందే. అచ్చు వైఎస్ మాదిరిగా దీర్ఘాలు తీస్తూ మాట్లాడటం, చేతులు అటు ఇటు తిప్పటం, సందర్భానుసారంగా సామెతలు వాడటంతో షర్మిల జనాలకు కరెక్టయిపోయారు. ఒక మహిళ అన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయడం ఇపటికీ ఒక రికార్డు.

ఆ సమయంలో సాక్షి బాధ్యతలు చూస్తున్న సజ్జల, ఆమె పాదయాత్ర ఫీడ్‌బ్యాక్‌ను నిరంతరం జైల్లో ఉన్న జగన్‌కు అందించేవారట. ఆ క్రమంలో ఇక పార్టీ నీ చేతులో ఉండదని, షర్మిల అచ్చం వైఎస్‌లా చేతులు అటూ ఇటూ తిప్పడం, ఆయనలా మాట్లాడుతుండటంతో జనం ఆమె వైపు ఆకర్షితులవుతారని చెప్పారన్నది షర్మిల కుటుంబసభ్యుల భావన.

దానితో జైలుకు వచ్చిన షర్మిలను " పాపా.. నువ్వు అలా నాన్న మాదిరిగా చేతులు అటూ ఇటూ తిప్పవద్దు. బాగుండదు. రెండు చేతులతో నమస్కారం పెట్టు. ఎక్కువ మాట్లాడవద్దు. సింపుల్‌గా మాట్లాడు" అని చెప్పడంతో, భర్తకు కూడా చెప్పకుండా.. అన్నమీద అమితమైన ప్రేమతో.. నా తండ్రి కోసమంటూ మండుటెండల్లో పాదయాత్రకు బయలుదేరిన షర్మిల, అన్నమాటలకు ఖంగుతిన్నదట.

నిజానికి ఆమె తన భర్త బ్రదర్ అనిల్‌కు చెప్పకుండానే, తండ్రి తర్వాత తండ్రిలా భావించే అన్న కోసం పాదయాత్రకు బయలు దేరిన విషయాన్ని షర్మిల కుటుంబసభ్యులు ఇప్పటికీ చెబుతుంటారు. అసలు పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు ఒక రాజ్యసభ స్థానం లభించిన సమయంలో కూడా.. షర్మిలను ఎంపి కాకుండా, "కుటుంబంలో ఒకరే రాజకీయాల్లో ఉండాలి. నువ్వు వ్యాపారాలు చూసుకో. నేను రాజకీయాలు చూసుకుంటానని" షర్మిలతో చెప్పించింది కూడా సజ్జలనే అని, దానివెనక భారతీరెడ్డి ఉన్నారన్నది షర్మిల కుటుంబసభ్యుల అనుమానం.

డిజిటల్ న్యూస్ పేపర్
ఆదివారం 02, మార్చి 2025
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, మార్చి 2025



# ప్రతి నియోజకవర్గానికి మోడల్ స్కూల్

- జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించండి
- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌పై 3న శాసనసభ్యులతో వర్క్ షాపు నిర్వహణ
- పీజీ ఫీసు రీ యింబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు
- అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయండి
- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పై విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



**అమరావతి, మహానాడు:** ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాలవిద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో మంత్రి లోకేష్ చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఏపీ మోడల్ ఎడ్యుకేషన్, జిఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈనెల మూడోతేదీన శాసన సభ్యులతో ఉండవల్లి నివాసంలో వర్క్ షాపు నిర్వహించనున్నట్టు చెప్పారు. అదేవిధంగా ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీ మేరకు పీజీ ఫీజు రీ యింబర్స్‌మెంట్ అమలుకు విధివిధానాలు రూపొందించాల్సిందిగా ఆదేశించారు. అపార్ ఐడీ ద్వారా కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల పురోగతి ట్రాక్ చేయాలని సూచించారు. యాక్టివ్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాలని కోరారు.

అమరావతిలో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఎఐ యూనివర్సిటీ ఏర్పాటుకు పనులను వేగవంతం చేయాలని అన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఒకేషనల్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చి, ఎంప్లాయ్ మెంట్, ఎంటర్ ప్రైజింగ్ పై దృష్టిసారించాలని సూచించారు. జిల్లాల వారీగా ఏర్పాటు చెయ్యాలి అనుకుంటున్న పరిశ్రమల క్లస్టర్లకు అవసరమైన నైపుణ్యం గల యువతను సిద్ధం చేసే బాధ్యత స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తీసుకోవాలని అన్నారు. పాఠశాల విద్య నుంచి ఇంటర్, డిగ్రీవరకు చేరని డ్రాపవుట్స్ ను కనీస స్థాయికి తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు స్కూలు మేనేజ్ మెంట్ కమిటీ (ఎస్ఎంసి)లను బలోపేతం చేసి, వారిని భాగస్వామ్యులను చేయాలి. సోషల్ గ్రూప్స్, ప్రాంతాల వారీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత పాలకులు చేసిన తప్పిదాల కారణంగా పాఠశాల విద్యలో నెలకొన్న డొల్లతనాన్ని ఇటీవల అసర్ నివేదిక బహిర్గతం చేసింది, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీపై దృష్టిపెట్టాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను కూడా సమీక్షించాలని అన్నారు.

గ్రామస్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు స్పోర్ట్స్ లీగ్స్ నిర్వహించి క్రీడలను ప్రోత్సహించాల్సిందిగా సూచించారు. కేవలం విద్యా సంబంధ అంశాలపైనేగాక కోకరిక్యులర్ యాక్టివిటీస్ పై దృష్టి పెట్టాల్సిందిగా సూచించారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని సాధించేందుకు కళాశాలల వారీగా ఎప్పటి కప్పుడు ప్లేస్ మెంట్స్‌ను ట్రాక్ చేస్తూ, ఎపిఎస్ఎస్డిసి ద్వారా నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, కెపిఎంజి ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో నిప్పుల కొలిమి

- 124 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో రికార్డ్ ఉష్ణోగ్రతలు
- గోధుమ, శనగ వంటి పంటలకు ముప్పు
- రానున్న నెలల్లో దేశ వ్యాప్తంగా ఎండలు దంచి కొట్టవచ్చని ఐఎండీ వార్నింగ్

(వెంకట్)

1901 తర్వాత భారత దేశంలో ఫిబ్రవరి నెలలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. సగటు ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు శుక్రవారం వెల్లడించింది.

మొదటిసారిగా, దేశ వ్యాప్తంగా సగటు కనిష్ట ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైంది. 124 ఏళ్ల తర్వాత అత్యంత వెచ్చని ఫిబ్రవరి నమోదైంది.



ఇది గోధుమ, శనగ వంటి పంటలకు ముప్పు కలిగించవచ్చని హెచ్చరించింది. మార్చి నెలలో దేశం లోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త డీఎస్ పాయ్ వెల్లడించారు. 2023 తర్వాత గరిష్ట ఉష్ణోగ్రత పరంగా ఫిబ్రవరి 2025 రెండో అత్యంత వెచ్చనిది. రానున్న నెలల్లో దేశ వ్యాప్తంగా ఎండలు దంచి కొట్టవచ్చని ఐఎండీ వార్నింగ్ ఇచ్చింది.

# ఏపీలో రాజకీయ పరిస్థితులు దారుణం

- పోసాని ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం
- బలహీనులపై పగ తీర్చుకోవడమే
- నటి పూనమ్ కౌర్



**ముంబయి:** ఏపీలో రాజకీయ పరిస్థితులు దారుణంగా మారాయని, ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఏపీలో పరిస్థితులు బాగాలేవని టాలీవుడ్ నటి పూనమ్ కౌర్ వ్యాఖ్యానించారు. పోసాని కృష్ణమురళి ఆరోగ్య పరిస్థితి తనకు ఆందోళన కలిగిస్తోందని, బలహీనులను అరెస్ట్ చేసి తీసుకెళ్లడం పగ తీర్చుకోవడమేనని విమర్శించారు. గతంలో పవన్ కల్యాణ్ ను విమర్శించే సమయంలో, పోసాని పరోక్షంగా పూనమ్ కౌర్ గురించి పలుమార్లు ప్రస్తావించారు. ఆ సమయంలో పోసాని మాటలతో తాను బాధపడినప్పటికీ, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పూనమ్ పేర్కొన్నారు. సినీ పరిశ్రమంలో వర్గ వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటి ఆరోపణలతో అరెస్టయిన నటుడు పోసాని కృష్ణ మురళికి అస్వస్థత అంటూ వార్తలు రావడం తెలిసిందే.

# ‘సూపర్ సిక్స్’ అమలు చేసి తీరుతాం

- బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు పెద్దపీట
- జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు
- ఇప్పటికే ఉచిత ఇసుక, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నాం
- ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతాం
- జగన్‌లా మాట తప్పే నైజం చంద్రబాబుది కాదు
- రాయలసీమను రతనాల సీమ చేస్తాం
- చేసిన తప్పులకు ఎంతటివారికైనా శిక్షలు తప్పవు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**పెనుకొండ/సోమందేపల్లి:** ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ అమలు చేసి తీరుతామని, దీనిలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. అన్నదాత పథకాన్ని కూడా జూన్‌లోనే అమలు చేయనున్నట్లు తెలిపారు.

ఈ నెల ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శనివారం సోమందేపల్లి మండలం మాగెచెరువులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, రూ. 12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించిన మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని తు.చ. తప్పకుండా అమలు చేస్తామని స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నామన్నారు.

వచ్చే జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తల్లికి వందనం పథకం కింద స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు అందజేస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే ఆ అందరికీ ఆ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వైఎస్ జగన్ లా తమ నాయకుడు మాట తప్పే మనిషి కాదన్నారు. అమ్మఒడి పేరుతో స్కూల్ కు వెళ్లే విద్యార్థులందరికీ సాయమందిస్తామని చెప్పి తల్లులను మోసం చేశాడని విమర్శించారు. కేవలం ఇంటిలో ఒకరికి మాత్రమే అమ్మఒడి పథకం వర్తింపజేశారన్నారు.

### త్వరలో రేషన్ కార్డులు, ఆటోలు పంపిణీ

త్వరలో నూతన రేషన్ కార్డులు అందజేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుంటున్న పేదలకు ఆర్థిక సాయం అందిస్తామని, కొత్తగా ఇళ్ల నిర్మాణాలు కూడా చేపట్టనున్నామని తెలిపారు. త్వరలో నిరుద్యోగ యువతకు ఆటోలు కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వాటితో పాటు డెయిరీ, ఇతర యూనిట్లు కూడా నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. 2024-25కు సంబంధించి కొంతమందికి ఇప్పటికే స్వయం ఉపాధి యూనిట్లు కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నూతన లబ్ధిదారులతో యూనిట్లు నెలకొల్పనున్నట్లు మంత్రి తెలిపారు.

### 8న కుట్టు మిషన్ల పంపిణీ

ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో 85 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ నియోజక వర్గంలోనూ కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. సోమందేపల్లిలో టైలరింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నామని, మహిళలంతా పేర్లు నమోదు చేసుకోవాలని మంత్రి కోరారు. పేర్లు నమోదు చేసుకున్నవారందరికీ కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు.

### బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు పెద్దపీట

శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతులకు, బీసీలకు సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని మంత్రి సవిత తెలిపారు. . రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రూ. 3,22,359 కోట్లు భారీ బడ్జెట్ ను మంత్రి పయ్యావుల ప్రవేశపెట్టారన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, తల్లికి వందనం పథకం అమలుకు 9,407 కోట్లు కేటాయించారన్నారు. వ్యవసాయానికి 48,340 కోట్లు కేటాయిస్తూ, రైతులతో పాటు బీసీలకూ బడ్జెట్ లో పెద్దపీట వేశారు. ముఖ్యంగా బీసీలకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేటాయింపులు చేశారన్నారు.



### జనాలను మోసగించిన జగన్

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, కనీసం కాలువల్లో తట్ట మట్టి కూడా వేయలేదని మంత్రి సవిత మండిపడ్డారు. సీపీఎస్ రద్దు అంటూ సీపీఎస్ ఉద్యోగులను, మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను జగన్ వంచించారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమను రతనాల సీమగా మార్చాలని రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే హంద్రీనీవా రెండో దశ పనులు మొదలయ్యాయన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు.

### మాగెచెరువు నాకు మెట్టినిల్లు

రాంపురం పుట్టినిల్లయితే... మాగెచెరువు తనకు మెట్టినిల్లు అని మంత్రి సవిత అభిప్రాయపడ్డారు. గడిచిన ఎన్నికల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయకపోయినా మాగెచెరువు వాసులు తనకు అత్యధిక మెజార్టీ కట్టబెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, గ్రామంలో రూ.12 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించినట్లు వెల్లడించారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని స్పష్టంచేశారు. నూతన సీసీ రోడ్లు, కాలువలతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు, నూతన ఇళ్లు అందజేస్తామని మంత్రి సవిత వెల్లడించారు.

### చేసిన తప్పులకు శిక్షలు తప్పవు

చట్టవిరుద్ధంగా ఎవరు వ్యవహరించినా, తప్పులు చేసినా శిక్షలు తప్పవని మంత్రి సవిత ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపులకు తావేలేదన్నారు. జగన్ హయాంలో వైసీపీ మూకలు బరితెగించి, రాజ్యాంగాన్ని అతిక్రమించి దౌర్జన్యాలకు, దారుణాలకు ఒడిగట్టారన్నారు. మహిళలను తమ మాటలతో, చేతలతో వేధింపులకు దిగారన్నారు. వారందరూ ఇప్పుడు శిక్షలు అనుభవిస్తున్నారని, చట్టం తన పని తాను చేసుకుంటోందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబును, తనతో సహా మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రను, స్పీకర్ అయ్యన్నపాత్రుడితో పాటు మరెందరో టీడీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి జగన్ ప్రభుత్వం వేధించలేదా...? అని ప్రశ్నించారు.

### జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించనున్న ఇండియన్ డిజైన్స్ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత కోరారు.

ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికి టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి, రూ.13 వేల జీతంతో పాటు ఇంటెన్సివ్ కూడా ఇస్తారని మంత్రి వెల్లడించారు. యువతతో పాటు మహిళలు కూడా ఈ జాబ్ మేళాను వినియోగించుకోవాలన్నారు.

# 62 ఏళ్ళ వరకూ ‘ఆశా’ విధుల్లో ఉండొచ్చు!

- ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరిమితిన పెంపు
- కూటమి సర్కారు నిర్ణయం
- సీఎం చంద్రబాబుకు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ధన్యవాదాలు



**మంగళగిరి,మహానాడు**

ప్రజలు, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు మధ్య వారధులుగా నిలిచిన ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు. చరిత్రాత్మకమైన ఈ నిర్ణయం.. వైద్య, ఆరోగ్య రంగంపై ఎన్డీయే కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆయన ఎక్స్ వేదికగా శనివారం స్పందించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. వయో పరిమితి పెంపు నిర్ణయంతో రాష్ట్రంలోని 42,752 మంది ఆశా వర్కర్లకు ప్రయోజనం చేకూరుతుంది.

ఎన్నికల ముందు ఆశాలకిచ్చిన హామీ మేరకు మా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆశావర్కర్లకు దేశంలోనే మొట్టమొదటి సారిగా గ్రాట్యూటీని కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. 30 ఏళ్ల పాటు సేవల్లో ఉన్న ప్రతి ఆశా కార్యకర్తకు గ్రాట్యూటీ కింద రూ.1.50 లక్షల వరకు లబ్ధి చేకూరుతుంది. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా రూ.10 వేల చొప్పున ఆశా వర్కర్లకు ఏపీ ప్రభుత్వం జీతం అందిస్తున్నదనే విషయం తెలియజేసేందుకు గర్విస్తున్నాను. అలాగే ఆశా వర్కర్లకు రెండు కాన్పులకు సంబంధించి సుమారు 180 రోజుల ప్రసూతి సెలువుల్ని పని దినాలుగా పరిగణలోకి తీసుకుని వేతనం చెల్లించనుంది. సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాను.

# అర్హత ఉంటే వైసీపీ పేటీఎం బ్యాచ్‌కు కూడా రూ.15 వేలు!

- గత పాలకులు మహిళల సంక్షేమాన్ని విస్మరించారు
- వైసీపీ పాలనలో మహిళలపై నేరాలు ఘోరాల్లో ఏపీ ముందంజలో ఉంది
- పెళ్లికానుక, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, బడికొస్తా పథకాలను రద్దు చేశారు
- సున్నా వడ్డీని కుదించి డ్వాక్రా మహిళలను మోసం చేశారు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు పారిశ్రామిక ప్రోత్సాహాన్ని ఎగ్గొట్టారు
- గత వైసీపీ పాలనంతా దోచుకోవడం దాచుకోవడమే.. మహిళల కోసం చేసింది ఏమీ లేదు
- మాజీ మంత్రి పీతల సుజాత నిప్పులు

**మంగళగిరి, మహానాడు:** వైసీపీ నేతలు గత పాలనలో మహిళలు ఉన్నారన్న సంగతే మరచి మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడమే కాకుండా నేడు కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా బడ్జెట్ పై విమర్శలు చేయడం సిగ్గు చేటని మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. అనేక మహిళా పథకాలను రద్దు చేయడమే కాకుండా.. నాడు మహిళలపై ఎన్నో నేరాలు ఘోరాలు జరిగినా జగన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.



3,22,359 కోట్ల తో ప్రవేశ పెట్టిన ఏపీ బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుంది. మహిళా శక్తిని గుర్తించి మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం హర్షణీయం. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించేలా చంద్రబాబు నిత్యం ఆలోచిస్తుంటారని సుజాత అన్నారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే..

మహిళా శిశు సంక్షేమానికి రూ.4,332 కోట్లు బడ్జెట్ లో కేటాయించడంపై మహిళలందరి తరపున ముఖ్యమంత్రికి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్న. మొదటి నుండి మహిళలకు చంద్రబాబు, ఆయన ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటగలరని గుర్తించి మొట్టమొదటి సారి పురుషులతో సమానంగా ఆస్తిలో వాటకల్పించి అన్న నందమూరి తారకరామారావు మహిళల ఆత్మగౌరవాన్ని పెంచారు. దాన్ని కొనసాగిస్తూ.. మహిళలకు మరింత ఆర్థిక చేయూతనిచ్చేలా.. మహిళలు వారి కాళ్లమీద వారు నిలబడేలా డ్వాక్రా గ్రూపులను తీసుకు వచ్చి చేదోడును అందించిన ఘనత చంద్రబాబుది.

మహిళల పేరుమీద ఇళ్ల పట్టాలు ఇవ్వడం, మహిళలకు కండెక్టర్ జాబులు ఇవ్వడం, మహిళల పేరుమీద ప్రభుత్వ కార్డులు ఇవ్వడం వంటి గొప్ప నిర్ణయాలు తీసుకుని మహిళలకు సరైన గుర్తింపునిచ్చారు చంద్రబాబు. ఈ బడ్జెట్ మహిళా సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతుంది. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉంది... మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తుంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మహిళా సంక్షేమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు. గత వైసీపీ పాలన అంతా దోచుకోవడం దాచుకోవడమే. తల్లిని చెల్లిని కూడా గెంటేసిన వ్యక్తికి బయటి మహిళలను అక్కా చెల్లి అంటూ పిలిచే అర్హత ఎక్కడిది?. ఉచిత ఇళ్ల పేరుతో మహిళలను మోసం చేశారు. ఓటీఎస్ అంటూ పదివేల నుండి రూ. 30 వేల వరకు దండుకున్నారు.

సెంటు పట్టా పేరుతో పేదలను వంచించారు. టీడీపీ పాలనలో కట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు. టీడీపీ పాలనలో అమలైన పెళ్లి కానుకను రద్దు చేశారు. అంగన్ వాడీలకు జీతాలు పెంచకుండా ఇబ్బంది పెట్టారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం అమ్మకాలతో దోపిడీకి తెరలేపారు.. మహిళలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోలేదు. సున్నా వడ్డీని ఐదు లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచుతామని డంబాలు పలికిన జగన్ రెడ్డి దాన్ని మూడు లక్షలకు కుదించాడు. ఆ వడ్డీని కూడా ఆయన కట్టలేదు కేంద్రమే భరించింది. జగన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు ఒక్క రూపాయి ఇవ్వకపోగా.. డ్వాక్రా మహిళలు దాచుకున్న అభయహస్తం నిధులు రూ.2100 కోట్లను దారి మళ్లించి డ్వాక్రా మహిళలకు అన్యాయం చేశారు. మళ్లీ వీళ్లకు డ్వాక్రా మహిళల గురించి మాట్లాడే అర్హత ఉందా?

అమ్మఒడి రూ. 13 వేలు ఇచ్చి నాన్న బుడ్డితో దాదాపు రూ. 70 వేలు దండుకున్నారు. మహిళలను పారిశ్రామికంగా ప్రోత్సహిస్తామని చెప్పి.. ఇవ్వాల్సిన రాయితీలు ఇవ్వకుండా ఎగ్గొట్టారు. బాలికలకు బడికొస్తా పథకంలో భాగంగా అమలు చేసిన సైకిళ్ల పంపిణీని పక్కన పెట్టారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లిబిడ్డను సురక్షితంగా ఇంటికి తీసుకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అంబులెన్స్ సేవలు “తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్”ను రద్దు చేశారు. గిరిజన ప్రాంతాల్లో మహిళల కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్స్ లను ఆపేశారు. గిరిజన గర్భిణీల కోసం ఏర్పాటు చేసిన వసతీ గృహాలను మూసేశారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ లను అటకెక్కించారు. పండుగలకు పేదలకు ఇచ్చే రంజన్ ,క్రిస్మస్, సంక్రాంతి కానుకలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. దిశా పేరుతో డ్రామాలు ఆడారే తప్పా.. జగన్ పాలనలో ఆడబిడ్డకు రక్షణగా నిలిచే ఒక్క రక్షణ వ్యవస్థ కూడా లేదు. మహిళలకు రక్షణ లేకుండా వైసీపీ పాలనలో చట్టాలను నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది.

స్కూల్స్ ఓపెన్ చేసిన వెంటనే తల్లికి వందనం అమలు చేస్తాం. తల్లికి వందనంపై వైసీపీ పేటీఎం బ్యాచ్ దారుణంగా ట్రోల్ చేశారు. అర్హత ఉంటే వైసీపీ పేటీఎం బ్యాచ్‌కు కూడా రూ.15 వేలు ఇస్తాం. ఇది ప్రజల ప్రభుత్వం.. ప్రజా పాలన నడుస్తుంది.. ప్రజలందరూ సంతోషంగా ఉండటమే కూటమి లక్ష్యం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, మార్చి 2025 ||

## చేయి చేయి కలుపుదాం...

# ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

- పిఠాపురం సభపైనే యావత్ దేశం చూపు
- నోరుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు.
- జనసేన ఆవిర్భావ సభ నిర్వహణ కమిటీల సమావేశంలో పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**కాకినాడ, మహానాడు:** పిఠాపురం వేదికగా ఈ నెల14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో దిగ్విజయం సాధించిన అనంతరం జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉన్నదని, సభను జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హోలీ పండగ నిర్వహిస్తున్న ఈ సభను పండగ వాతావరణంలో జరుపుకొందామని చెప్పారు. సభ జరిగిన తీరు చూసిన ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు జనసేనే అన్నట్టు మనందరం కలిసి పని చేద్దామని అన్నారు. సభ నిర్వహణ కోసం వేసిన 14 కమిటీలు... సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కమిటీ మరో కమిటీతో సమన్వయం చేసుకుంటూ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఆవిర్భావ సభ నిర్వహణ కోసం నియమించిన కమిటీలతో శనివారం కాకినాడలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుంచి ఎన్నికైన ఎంపీలు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ లు, పీఓసీలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఎన్నో కష్టనష్టాలు, అటుపోటులను తట్టుకొని పార్టీని సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఎనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం ఆయన పని చేయలేదు. మానవత్వం, నిజాయతీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కానివిధంగా పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నాం. ఈ విజయం వెనుక పవన్ కల్యాణ్ కష్టం, త్యాగం ఎంతో ఉంది.గత వైసీపీ పాలనలో ఆయన్ను ఎంతలా టార్గెట్ చేశారో తెలుసు. వ్యక్తిగతంగా దూషించారు. ఈ రోజు మనమే అధికారంలో ఉన్నా దూషణపర్వం మాత్రం ఆగడం లేదు. పదవి ఉందనే అహంకారంతో ఆనాడు కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి నడిరోడ్డు మీద ఎలాంటి వ్యాఖ్యలు చేశారో తెలుసు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిన పాపానికి జన సైనికులు, వీరమహిళలపై దాడి చేయించి, అక్రమ కేసులు బనాయించారు.

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. బటన్లు నొక్కుతున్నాం.. నొక్కుతున్నామని చెప్పి రాష్ట్ర భవిష్యత్తును తొక్కేశారు. పాలనపై ఏదైనా ప్రశ్నిస్తే చాలు కేసులు పెట్టి భయపెట్టారు. అలాంటి పరిస్థితుల్లో కూడా జనసేన పార్టీ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా మత్స్యకారుల సమస్యలపై మత్స్యకార అభ్యున్నతి యాత్ర చేపట్టాం. కాకినాడ నుంచి నరసాపురం వరకు పాదయాత్ర చేశాం. మత్స్యకారుల కడుపుకొట్టే 217 జీవో ను పవన్ చించేశారు. రోడ్ల దుస్థితిపై గుడ్ మార్నింగ్ సీఎం సార్ అనే డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టాం. గుంతల రోడ్లను ప్రజల ముందుపెట్టాం.

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈగోలు పక్కన పెట్టి మనందరం కలిసి పనిచేయాలి. చిన్న చిన్న అభిప్రాయభేదాలు ఉంటే మనం మాట్లాడుకుంటే సమసిపోతాయి. కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమానమే. ఒకరు ఎక్కువ... ఇంకొకరు తక్కువ కాదు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇంతటి ఘన విజయం సాధ్యమైంది. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఆయన తన భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు.

ప్రభుత్వం మారినా నోటికొచ్చినట్లు మాట్లాడే వారిని వదిలిపెట్టాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే వారిపై బురద జల్లాలని చూస్తే మీరు హీరోలు అవ్వరు... జీరోలు అవుతారు. పార్టీ, నాయకుడిని కించపరిచేలా ఎవరూ మాట్లాడినా జనసైనికులు, వీర మహిళలు కచ్చితంగా ఖండించాలి. అయితే దానికి సరైన పద్ధతి ఎన్నుకోవాలి. ఆవిర్భావ సభ కోసం పని చేయాలనుకునే ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తాం. సభ నిర్వహణకు 14 కమిటీలు వరకు నియమించాం. ఇందులో 254 మంది వరకు సభ్యులున్నారు. కమిటీల్లో పేరు లేకపోయినంత మాత్రమూ మీరు పని చేయొద్దని కాదు. ప్రతి ఒక్కరు పనిచేస్తేనే సభ విజయవంతం అవుతుంది. ఆవిర్భావ సభకు సమయం చాలా తక్కువగా ఉంది.

కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ నగర అధ్యక్షుడు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, శాసన సభలో ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, అరవ శ్రీధర్, జనసేన ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, పార్టీ నేతలు, మహిళ నేతలు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ ఆవిర్భావ సభకు సన్నాహాలు మొదలు

చిత్రాడ, మహానాడు: పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు సన్నాహాలు మొదలయ్యాయి. సభా ప్రాంగణం వద్ద వేదిక నిర్మాణం పనులను పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం సాయంత్రం భూమి పూజ చేసి ప్రారంభించారు. పార్టీ శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యుడు, ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యవర్గం, ఆవిర్భావ సభ నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు.





## నేరం జరిగిన 100 రోజుల్లో

# శిక్ష పడేలా చేయడమే లక్ష్యం

- శిక్షణ పూర్తి చేసుకున్న 395 మంది ఎస్సైలకు అభినందనలు
- 97 మంది మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్లుండడం గర్వకారణం
- అనంతపురంలో సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొన్న హోంమంత్రి
- రెడ్ బుక్ ప్రకారం ముందుకెళ్తే వైసీపీ నేతలెవరూ రోడ్లపై తిరగలేరు
- పోసానికి స్క్రిప్ట్ ఎవరిచ్చినా.. అనుభవించాల్సింది ఆయనే
- వైసీపీ మాజీ ఎంపీ మాధవ్ అంతర్యుద్ధం వ్యాఖ్యలు విడ్డూరం
- అంతర్యుద్ధం వైసీపీలో రాకుండా ముందు చూసుకోండి
- పరేడ్ అనంతరం మీడియాతో హోంమంత్రి వంగలపూడి అనిత
- జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనానికి భూమిపూజ నిర్వహించిన హోంమంత్రి
- అనంతపురంలో పోలీసులు నిర్వహించే పాఠశాలను పరిశీలన
- పోలీస్ క్యాంటీన్ స్టోర్లను పరిశీలించిన హోంమంత్రి అనిత





**అనంతపురం:** నేరం జరిగిన వంద రోజుల్లోగా శిక్ష అమలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం లక్ష్యంతో ముందుకెళుతోందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ప్రజలు, పోలీసుల భాగస్వామ్యంతో ఆ లక్ష్యాన్ని సాధిస్తామని ఆమె స్పష్టం చేశారు. విజయనగరం జిల్లాలో నమోదైన ఫోక్సో కేసులో 100 రోజుల్లోనే నిందితుడికి శిక్ష పడేలా చేసినట్లు పేర్కొన్నారు.

ప్రజల భద్రత విషయంలో పోలీసుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. అనంతపురం జిల్లా పీటీసీ పరేడ్ మైదానంలో శనివారం జరిగిన శిక్షణ ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి ప్రసంగిస్తూ..ఉన్నతమైన చదువులు చదివి పోలీస్ వృత్తిపై గల అంకితభావంతో 394 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు శిక్షణ పూర్తి చేసుకోవడం వల్ల హోంశాఖకు మరింత బలం చేకూరిందన్నారు. శిక్షణ పొందిన వారిలో 300 సివిల్, 94 మంది ఏపీఎస్పీ ఎస్సైలు, ఒకరు ఏఆర్ ఎస్సై ఉన్నట్లు వివరించారు.

మొత్తం ఎస్ఐలలో ఏకంగా 97 మంది మహిళా సబ్ఇన్‌స్పెక్టర్లుండడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. పోలీస్ గా సేవలందించేందుకు మహిళలైనా సిద్ధమై కఠిన పరీక్షలు ఎదుర్కోవడం ప్రశంసనీయమన్నారు. యువరక్తం ఉత్సాహంతో పని చేయడమే కాకుండా టెక్నాలజీని ఉపయోగించుకుని నేర నియంత్రణ చేస్తామని హోంమంత్రి తెలిపారు. శాంతి భద్రతల కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.కేసు నమోదు చేసిన వెంటనే నిందితులపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామన్నారు.

సివిల్ ఇండోర్, అవుట్ డోర్ విభాగాల శిక్షణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ఎస్సైలను మెడల్, సర్టిఫికెట్, చీఫ్ మినిస్టర్ పిస్టల్ తో హోంమంత్రి అనిత సత్కరించారు. సివిల్ విభాగం ఫైరింగ్ లో ప్రతిభ చాటిన ఎస్సైలకు ట్రోఫీ అందించారు. సివిల్ విభాగం ఫైరింగ్ ఇండోర్, అవుట్ డోర్ లో ప్రతిభ చాటిన విజేతలను ప్రశంసించారు. ఏపీఎస్పీ విభాగాల్లోని ఇండోర్, అవుట్ డోర్, ఫైరింగ్, ఆల్ రౌండ్ ప్రతిభ కనబరచిన ఎస్సైల ప్రతిభను కొనియాడారు. ఎస్ఐల శిక్షణ పూర్తి కావడం హోంశాఖ కుటుంబ సభ్యురాలిగా తనకెంతో గర్వ కారణమన్నారు.

పోలీస్ శాఖలో ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి పోలీస్ తనకు తోబుట్టువుతో సమానమన్నారు. ప్రజలకు కష్టమొస్తే దేవుడి తర్వాత పోలీసుల దగ్గరకు వెళ్లి చెప్పుకుంటారన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 9 నెలల్లో లక్ష కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఏఓబీ సరిహద్దుల్లో వేల ఎకరాల గంజాయి సాగును ప్రక్షాళన చేశామన్నారు. పోలీసుల సంక్షేమంపై ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టిసారించినట్లు తెలిపారు. లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ తదుపరి లక్ష్యమన్నారు.

ఈవ్ టీజింగ్, గంజాయి రవాణా, సాగు వంటి నేరాలను అరికట్ట డానికి సీసీ కెమెరాలు, డ్రోన్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కి రెండు డ్రోన్లు అందుబాటులో ఉంచుతామన్నారు. గత ప్రభుత్వం పోలీస్ శాఖకు ఐదేళ్లలో రూ.900 కోట్ల బకాయిలు పెట్టగా వాటిని కూటమి ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇంతవరకు ఏపీకీ అప్పా లేదు.. గ్రే హౌండ్స్ బెటాలియన్ లేదని విమర్శించారు. త్వరలో అప్పాకు భూమి పూజ చేయనున్నట్లు హోంమంత్రి వెల్లడించారు. ఇన్విజిబుల్ పోలీసింగ్ కు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

అంతర్యుద్ధం అంటూ వ్యాఖ్యలు చేసిన వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు హోంమంత్రి అనిత తనదైన శైలిలో బదులిచ్చారు. వైసీపీలో ముందు అంతర్యుద్ధం రాకుండా ఆ పార్టీ నాయకులు చూసుకోవాలన్నారు. నోరు ఉంది కదా అని రెచ్చిపోవడానికి ఇది గత ప్రభుత్వం కాదు..కూటమి ప్రభుత్వమని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో తప్పు చేసినవాడు ఎవడైనా శిక్ష తప్పదని హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వం చట్ట ప్రకారమే ముందుకు వెళ్తుందన్నారు. రెడ్ బుక్ ప్రకారం ముందుకెళ్తే వైసీపీ నేతలెవరూ రోడ్లపై తిరగలేరన్నారు. పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు నమోదైనట్లు హోంమంత్రి తెలిపారు. పోసానికి స్క్రిప్ట్ ఎవరిచ్చినా.. అనుభవించేది రాజానే అన్నారు.

ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడితే చర్యలు తప్పవన్నారు. పోసాని వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయన్నారు. ఏది పడితే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదనారు. నారా లోకేశ్ ,పవన్ కళ్యాణ్ కుటుంబంపై పోసాని వ్యాఖ్యలను ఏ ఒక్కరైనా సమర్థిస్తారా? అంటూ ఆమె ప్రశ్నించారు.

అనంతపురం జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనానికి హోంమంత్రి అనిత భూమిపూజ నిర్వహించారు. అనంతపురంలో పోలీసుల నేతృత్వంలో నిర్వహించే పాఠశాలను పరిశీలించి అక్కడి చిన్నారులతో ఆమె ముచ్చటించారు. పోలీస్ క్యాంటీన్ స్టోర్లను కూడా హోంమంత్రి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ . ఇతర ప్రజాప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీ తోడుతో ఏపీలో పర్యాటక వెలుగులు!

- పర్యాటక పెట్టుబడుల కోసం మంత్రి కందుల దుర్గేష్ జర్మనీ పర్యటన
- మార్చి 4 నుండి 6 వరకు ఐటీబీ బెర్లిన్ -2025 సదస్సు
- ఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ పెట్టుబడులు తీసుకొస్తామని ధీమా
- త్వరలోనే హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులలో టూరిజం ఇన్వెస్టర్ సమ్మిట్ లు
- పర్యాటక రంగానికి ఊతమిస్తోన్న పరిశ్రమ హోదా, నూతన పర్యాటక పాలసీ, పీపీపీ విధానం

**రాజమహేంద్రవరం, మహానాడు:** సుస్థిర, బాధ్యతాయుత, సమగ్ర, పర్యావరణహిత పర్యాటక విధానాలతో అంతర్జాతీయ పర్యాటక పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ నెల నాలుగోతేదీన నుంచి ఆరు వరకు జర్మనీలో జరిగే ఐటీబీ బెర్లిన్ -2025 సదస్సుకు హాజరవుతున్నానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం రాజమహేంద్రవరంలోని తన జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించిన మంత్రి దుర్గేష్ జర్మనీ పర్యటన వివరాలు మీడియాకు వెల్లడించారు. జర్మనీ లోని బెర్లిన్ ఎక్స్ పో సెంటర్ సిటీ వేదికగా మూడు రోజుల పాటు జరిగే ఐటీబీ సదస్సుకు హాజరయ్యే పెట్టుబడిదారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాలని, స్థానికంగా ఉన్న అవకాశాలు,వనరులు చూసి పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తానని తెలిపారు. ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ఏపీని ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు, వేగవంతమైన పర్యాటకాభివృద్ధికి జర్మనీ వేదికగా నిలుస్తుందని భావిస్తున్నానన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పవర్ ఆఫ్ ట్రాన్సిషన్ లైవ్స్ హియర్ అనే థీమ్ తో ఐటీబీ బెర్లిన్ -2025 ఈవెంట్ జరుగుతోందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పర్యాటక వాణిజ్య ప్రదర్శన ఇంటర్నేషనల్ టూరిజం బోర్స్ బెర్లిన్(ఐటీబీ బెర్లిన్)లో పర్యాటక మంత్రిగా తాను, ఎండీ ఆమ్రపాలి పాల్గొని బెర్లిన్ వేదికపై రాష్ట్ర ప్రత్యేకతలు తెలిపి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తామని పేర్కొన్నారు.ట్రావెల్ , టూరిజం వృద్ధికి నిరంతరం ప్రేరణనిచ్చే ఈ ట్రేడ్ ఫెయిర్ లో 400కు పైగా అంతర్జాతీయ నిపుణులు పాల్గొననున్నారని, 200 సెషన్స్, 17 థీమ్డ్ ట్రాక్స్ ప్రదర్శించబడనున్నాయన్నారు.ప్రఖ్యాత హోటళ్లు, పర్యాటక బోర్డులు, టూర్ ఆపరేటర్లు, సిస్టమ్ ప్రొవైడర్లు, పరిశ్రమల నుండి ప్రతినిధులు, ట్రావెల్ ఎక్స్ పర్ట్స్ తదితరులు పాల్గొననున్నారని వారందరి సమక్షంలో రాష్ట్ర పర్యాటక విధానాలు, వనరులను వివరించి పెట్టుబడులు ఆకర్షిస్తామన్నారు.

అడ్వెంచర్, కల్చర్, లగ్జరీ, మెడికల్, హెల్త్, ఎంఐసీఈ టెక్నాలజీ, లగ్జరీ ట్రావెల్, టూరిజం సెక్టార్ లో ఉపాధి అవకాశాల కల్పన, ప్రపంచ గమ్యస్థానంగా స్థానిక ప్రాంతాలను ఎలా తీర్చిదిద్దాలి వంటి అంశాలకు మార్గదర్శకత్వంగా ఐటీబీ బెర్లిన్ నిలుస్తుందన్నారు. విభిన్న రకాల పర్యాటక పద్ధతులు ఎలా అమలు చేయాలో చెప్పేందుకు ఈ వేదిక చోటు కల్పిస్తోందన్నారు. ప్రధానంగా సాంకేతిక పరివర్తన (డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్), సుస్థిర అభివృద్ధి, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మార్కెట్ ట్రెండ్స్ ప్రధానాంశాలుగా ఈవెంట్ జరుగనుందన్నారు. అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేది పర్యాటక రంగం అని తెలుపుతూ భారీ స్థాయిలో పెట్టుబడులు రాబట్టడం ద్వారా రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించేందుకు అంతర్జాతీయ వేదికను ఉపయోగించుకోబోతున్నామన్నారు.

### పర్యాటకానికి సాంకేతిక అనుసంధానం

1966లో స్థాపించిన ఐటీబీ బెర్లిన్ పర్యాటక రంగంలో వస్తోన్న తాజా పరిణామాలు, అంతర్జాతీయ పరిశ్రమల విధానాలు, వైవిధ్య పర్యాటక పద్ధతులు, ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగం దోహదపడటం, పర్యాటక రంగంలో పోటీతత్వం మెరుగుపరిచేందుకు వ్యూహాలు తదితర అంశాలపై చర్చించేందుకు అంతర్జాతీయంగా గొప్ప వేదికగా నిలుస్తోందన్నారు. వేగవంతమైన పర్యాటకాభివృద్ధి కోసం సరికొత్త వ్యూహాలను చర్చించి అమలు చేసేందుకు ఉపయోగకరంగా ఈ ఈవెంట్ ఉపయోగపడనుందని మంత్రి దుర్గేష్ వివరించారు.

### జర్మనీలో వరుస సమావేశాలు

ప్రధానంగా 30 మందికి పైగా పెట్టుబడిదారులతో తనతో పాటు టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరుపుతామన్నారు. తప్పనిసరిగా ఏపీలో పెట్టుబడి పెట్టేలా తాము వివరిస్తామన్నారు. ఏపీ పర్యాటక రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను, సుస్థిర, బాధ్యతాయుతమైన పర్యాటకాన్ని వివరించేందుకు వరల్డ్ మీడియాతో నిర్వహించే పత్రికా సమావేశంలో ప్రసంగించి తద్వారా అంతర్జాతీయంగా ఏపీ పర్యాటక రంగం గురించి తెలిసేలా వివరిస్తానన్నారు. అంతేగాక జర్మనీలోని భారత రాయబారి హెచ్.ఈ. అజిత్ గుప్తే ఆధ్వర్యంలో అక్కడే నివాసముంటున్న భారతీయులు, ప్రవాస భారతీయులు, వివిధ అంతర్జాతీయ పర్యాటక, వాణిజ్య సంబంధిత వాటాదారులతో కలిసి పర్యాటక రంగంలో ఏపీ ప్రత్యేకతను ఐటీబీ బెర్లిన్ వేదిక -2025పై వివరిస్తానన్నారు. ప్రపంచ పారిశ్రామిక వేత్తలతో సంభాషించి రాష్ట్రంలో అనుసరిస్తున్న పెట్టుబడి అనుకూల విధానాలను వివరిస్తాను. వ్యాపారాన్ని సులభతరం చేసే క్రమంలో స్నేహపూర్వక విధానంలో ప్రవేశపెట్టిన సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని వివరిస్తాను. అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడంతో పాటు పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తామని పేర్కొన్నారు.

### ఏపీ ప్రభుత్వం దృష్టిసారించిన అంశాలివే...

ఐటీబీ బెర్లిన్ వేదికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా, పీపీపీ విధానం, పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులకు కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలు వివరించి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తానని వెల్లడించారు.రాష్ట్రంలోని బీచ్ లు, అందమైన సహజ ప్రకృతి దృశ్యాలు, చారిత్రక, వారసత్వ ప్రదేశాలు, సాంస్కృతిక సంపద, బౌద్ధ, ఆధ్యాత్మిక, ఎమ్ఐసీఈ పర్యాటకం తదితర అంశాలను వివరించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు.

పర్యాటక, అతిథ్య రంగాల్లో కల్పించే మౌలిక సదుపాయాలు,ఎకో టూరిజంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను హైలెట్ చేస్తానన్నారు. ఏపీని ఆహ్లాదం ఇచ్చే ప్రాంతంగానూ, మరోపక్క ఆదాయం ఇచ్చే ప్రాంతంగాను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పర్యావరణానికి విధ్వంసం కలిగేలా కాకుండా బాధ్యతాయుత పర్యాటకం అంశాలను ప్రస్తావించనున్నామన్నారు. సదస్సు అనంతరం మరో రెండు రోజులు వివిధ ప్రాంతాల పెట్టుబడిదారులతో ప్రత్యేకంగా సమావేశమై పెట్టుబడులు ఆహ్వానిస్తామన్నారు.

### త్వరలోనే హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులలో టూరిజం ఇన్వెస్టర్ సమ్మిట్‌ల నిర్వహణ

ఇప్పటికే విజయవాడ, విశాఖపట్టణం, న్యూఢిల్లీలో రీజినల్ టూరిజం ఇన్వెస్టర్ల సమ్మిట్ లు నిర్వహించామని త్వరలోనే తిరుపతి, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులలో నిర్వహించనున్నామన్నారు. తద్వారా ఏపీకి ఉన్న పొటెన్షియాలిటీని వివరిస్తామన్నారు. గతంలో ఉన్న మంత్రులు బూతుల పొటెన్షియాలిటీని చెప్పారు కానీ పర్యాటక సామర్థ్యాన్ని చెప్పలేకపోయారని విమర్శించారు. స్థానికంగా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పర్యాటక సామర్థ్యాన్ని తెలిపేందుకే బెర్లిన్ లో జరిగే సదస్సులో పాలుపంచుకుంటున్నానన్నారు. వైజాగ్ ఇన్వెస్టర్ సమ్మిట్ ద్వారా రూ.1200కోట్లకు పైగా పెట్టుబడులు, 8 ఎంవోయూలు కుదుర్చుకున్నామని గుర్తుచేశారు.

### త్వరలోనే బీచ్ లను అభివృద్ధి

దేశంలో 7 బీచ్‌లు బ్లూఫాగ్ సర్టిఫికేషన్ పొందితే అందులో రాష్ట్రంలోని రుషికొండ బీచ్ ఒకటన్నారు. బ్లూఫాగ్ సర్టిఫికేషన్ పొందడం ద్వారా అంతర్జాతీయ గుర్తింపుతో పాటు అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు వస్తాయన్నారు. తద్వారా సరైన నిర్వహణతో బీచ్ పొడవునా పరిశుభ్రతకు పెద్దపీట వేస్తామన్నారు. ఇప్పటికే కాకినాడ, సూర్యలంక, నెల్లూరులోని మైపాడ్, మచిలీపట్నం బీచ్‌లకు బ్లూఫాగ్ సర్టిఫికెట్‌ల కోసం కృషి చేస్తున్నామన్నారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంటుందన్నారు.

### ఏపీకి అంతర్జాతీయ పర్యాటకులు

టూరిజంతో పాటు ట్రావెల్ రంగం అభివృద్ధి కూడా ముఖ్యమని మంత్రి దుర్గేష్ తెలుపుతూ కనెక్టివిటీ పెంచేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి, కడప, కర్నూలు ప్రాంతాల్లో విమానాశ్రయాలున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని విమానాశ్రయాలను పెంచుకోవడం ద్వారా కనెక్టివిటీని విస్తరించవచ్చన్నారు. తద్వారా అంతర్జాతీయ పర్యాటకులు ఏపీకి వచ్చేందుకు అనువుగా ఉంటుందన్నారు.పర్యాటక ప్రాంతాల్లో సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతుల కల్పన ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

### రాయితీలు మెచ్చి వెల్లువలా పెట్టుబడులు

ఒబెరాయ్, మేఫైర్, తాజ్ గ్రూప్ లు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు మెచ్చి పెట్టుబడులు పెట్టేందుకు వచ్చారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఎట్మాస్ఫియర్ గ్రూప్ వైజాగ్, తిరుపతిలో పెద్ద ఎత్తున హోటళ్లు, రూమ్స్ పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలోని హరిత రిసార్ట్స్ టాప్ క్లాస్ రిసార్ట్ లుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. జిల్లా టూరిజం అభివృద్ధి కౌన్సిల్ ద్వారా కలెక్టర్, ఎంపీ, ప్రజాప్రతినిధులు, తాను కలిసి కడియం నర్సరీల దగ్గర రిసార్ట్ లు నిర్మించే ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు.

పెట్టుబడిదారులకు భూమి అవసరమైతే ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపామన్నారు. ఇప్పటికే చాలా పర్యాటక ప్రాంతాల్లో పనులు ప్రారంభమయ్యాయని వివరించారు. సీఎం సూచనల మేరకు రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో 50వేల గదులు తయారయ్యేలా తాము అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ఏడాది చివరి నాటికి 5,000 గదులు



నిర్మించేందుకు తాము కృషి చేస్తామన్నారు. పిచ్చుకలంకను పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టిన అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులను వివరించారు.

### నాడు వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యం

గత ప్రభుత్వంలో నాటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేసేందుకు నాటి పర్యాటక మంత్రి పనిచేశారని మంత్రి దుర్గేష్ విమర్శించారు. అద్భుతమైన సౌందర్యాలున్న ఏపీని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఏనాడూ కృషి చేయలేదన్నారు. రుషికొండలో వైసీపీ నిర్మించిన అక్రమ ప్యాలెస్ ల పై ఏప్రిల్, మేలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్యాలెస్ ను వారు స్వప్రయోజనాల కోసం కడితే తాము రాష్ట్ర ప్రయోజనాల కోసం వినియోగిస్తామన్నారు. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన దక్షిణాసియా ట్రావెల్ అండ్ టూరిజం సదస్సుకు హాజరైనప్పుడు కొందరు ఐటీబీ ప్రతినిధులు తమ వద్దకు వచ్చి ప్రతి ఏటా ఏపీ ప్రభుత్వానికి ఐటీబీ ఈవెంట్ కు రమ్మని ఆహ్వానం పంపినా గడచిన ఐదేళ్లలో ఏరోజూ సంబంధిత మంత్రికానీ, అధికారులు కానీ హాజరుకాలేదని తెలిపినట్టు మంత్రి వివరించారు.

ఈ క్రమంలో తాము ఐటీబీకి వస్తామని చెప్పడం శుభసూచకమని వారన్నట్టు మంత్రి తెలిపారు. ఢిల్లీ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సైతం ఏపీ ప్రభుత్వం ఈ మధ్య కాలంలో పర్యాటక, సాంస్కృతిక రంగాలపై చూపిస్తున్న చొరవతో ఇప్పటికే గండికోట, అఖండ గోదావరి ప్రాజెక్టులు మంజూరు చేశామన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళితే ఏప్రిల్ నుండి రెండు మూడు పెద్ద ప్రాజెక్టులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, సంబంధిత డీపీఆర్ లు తయారుచేసుకోమని సూచించినట్లు మంత్రి గుర్తుచేశారు.

ఏపీ ప్రభుత్వం సకాలంలో స్పందించడం వల్ల హర్యానాకు రావాల్సిన ప్రాజెక్టులను ఏపీకి మంజూరు చేసినట్లు షెకావత్ తెలిపినట్టు దుర్గేష్ వివరించారు. రాబోయే రోజుల్లో విశాఖ, తిరుపతి, అమరావతి, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, కాకినాడలో మరిన్ని పెద్ద ప్రాజెక్టులు ఇచ్చేందుకు కేంద్రం సానుకూలంగా ఉన్నట్టు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. బెర్లిన్‌తో పాటు స్పెయిన్, అమెరికా దేశాల్లో సైతం ఈ తరహా సమ్మిట్‌లు జరుగుతున్నాయని అందులో బెర్లిన్ ఏపీకి సరైన వేదికగా భావించామన్నారు.రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలున్నప్పటికీ కూడా అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర ప్రత్యేకతను వివరించమని ప్రోత్సహించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
5
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 02, మార్చి 2025

## మార్చి 8న పరేడ్ మైదానంలో లక్ష మంది మహిళలతో సభ

- మంత్రి సీతక్క



హైదరాబాద్, మహానాడు: మహిళా దినోత్సవం రోజున సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో సుమారు లక్ష మంది మహిళలతో సభను నిర్వహిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. మహిళా దినోత్సవం రోజున పలు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పాలసీని విడుదల చేస్తారని వెల్లడించారు. వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళల కుటుంబాలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను అందిస్తారని, పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేసే అవకాశముందని తెలిపారు. నారాయణపేట జిల్లాలో పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహిస్తున్నారని, మిగతా 31 జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు రంగ సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని ఆమె తెలిపారు. మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారని మంత్రి సీతక్క తెలిపారు.

## బీజేపీలోకి రాయలసీమ నేతల చేరిక

విజయవాడ, మహానాడు: బీజేపీలోకి రాయలసీమ నేతలు పలువురు శనివారం చేరారు. పార్టీ ఇక్కడి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చేతులు మీదుగా కాషాయ కండువా కప్పుకున్నారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలానికి చెందిన పారిశ్రామికవేత్త చంద్రశేఖర్ బీజేపీలో చేరారు. చంద్రశేఖర్ యూరప్ లో స్థిరపడి అనంతరం స్వదేశానికి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పారిపాలన నచ్చి పార్టీలో చేరుతున్నట్టు పురంధేశ్వరి ఈ సందర్భంగా చెప్పారు. వైసీపీ రాయలసీమ జోన్ మహిళా నేత రైల్వే కోడూరు మండలానికి చెందిన కుప్పాల జ్యోతి కాషాయ కండువా కప్పుకున్నారు. చేరికలను ఉద్దేశించి పురందేశ్వరి మాట్లాడారు. బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని అదేవిధంగా పార్టీ లో బాధ్యతలు కూడా నిర్వర్తించే విధంగా నేతలు సమయం కేటాయించి పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2029లో కూడా మా సార్ ముఖ్యమంత్రి అవ్వాలి : జీవీ రెడ్డి

విజయవాడ, మహానాడు: రాష్ట్ర బడ్జెట్ కేవలం రూ. 33,000 కోట్ల అతి తక్కువ రెవెన్యూ లోటుతోనే రూ. 3 లక్షల 22 వేల కోట్ల బారి బడ్జెట్‌ను ప్రణాళికబద్ధంగా రూపొందించారు. నేను నా వృత్తిని కొనసాగిస్తూ రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం పట్ల నాకు ఎప్పటికీ గౌరవం, అభిమానం ఉంటుందని జీవీ రెడ్డి అన్నారు. తక్కువ కాలంలోనే టీడీపీ లోనూ, ప్రభుత్వ వ్యవస్థలోనూ నాకు గౌరవప్రదమైన బాధ్యతలు అప్పగించడం నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. ఈ అవకాశానికి నేను ఎప్పటికీ మా సార్ నారా చంద్రబాబు నాయుడికి రుణపడి ఉంటాను. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం 2029లో కూడా మా సార్ ముఖ్యమంత్రి అవ్వాలి. రాష్ట్ర పురోగతికి ఆయనకు మద్దతుగా నిలవడం ప్రతి అభివృద్ధి కోరుకునే తెలుగు వ్యక్తి బాధ్యత అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## భాష్యం రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, మహానాడు: భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని వారికి పుష్పగుచ్ఛం అందజేసి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, ముత్తినేని రాజేష్, బంగారు బాబు, మాధవరావు, రఘు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ చాంద్ ముబారక్



అమరావతి, మహానాడు: నెల వంక కనిపించింది. పవిత్ర రంజాన్ మాసం ఆరంభమైంది. నెలంతా ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జూన్‌లో తెలంగాణ ప్రీమియర్ లీగ్

- బీసీసీఐ గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్,మహానాడు: ఐపీఎల్ ముగిసిన తర్వాత జూన్‌లో తెలంగాణ ప్రీమియర్ లీగ్ (TPL 2025) నిర్వహించుకునేందుకు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. TPLతో పాటు మొయినుద్దౌలా గోల్డ్ కప్‌ను తిరిగి ప్రారంభించేందుకు బీసీసీఐ సహక రించాలని HCA అధ్యక్షుడు జగన్ మోహన్ రావు కోరారు. బీసీసీఐ స్వాగతించింది. రాష్ట్రంలో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకరించాలని జగన్ మోహన్ రావు కోరడంతో.. బీసీసీఐ పెద్దలు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## 'ఢీ' షో డ్యాన్సర్ కల్యాణి ఆత్మహత్య

- తన చావుకు "అభి" కారణమంటూ సెల్ఫీ వీడియో

పోలీసుల అదుపులో నిందితుడు

హైదరాబాద్: 'ఢీ' షో డ్యాన్సర్ కావ్య కల్యాణి (24) ఆత్మహత్య చేసుకుంది.



ఖమ్మం జిల్లా పొన్నెకల్లు లోని తన ఇంట్లో సూసైడ్ చేసుకుంది. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు తన చావుకు "అభి" కారణమంటూ సెల్ఫీ వీడియో తీసుకుంది. తనను పెళ్లి చేసుకొని కాపురం ఉంటూ.. మరో పెళ్లి చేసుకున్నాడని ఆవేదన.. దీంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# ఇకపై ఆధార్ ప్రామాణీకరణ మరింత సులభం

- కొత్త వెబ్ సైట్ ప్రారంభించిన కేంద్రం

న్యూఢిల్లీ,మహానాడు: ఆధార్ ప్రామాణీకరణ అభ్యర్థనల ఆమోద ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధార్ గుడ్ గవర్నెన్స్ పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థల ద్వారా ఆధార్ ప్రామాణీకరణ అభ్యర్థన కోసం ఆమోద ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పోర్టల్ పని చేస్తుంది.

ఆధార్ (ఆర్థిక, ఇతర సబ్సిడీలు, ప్రయోజనాలు, సేవల లక్ష్య డెలివరీ) చట్టం, 2016 ప్రకారం ఈ పోర్టల్ వినియోగదారులకు చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. ఆరోగ్య సంరక్షణ విషయంలో వేగవంతమైన రోగి ధ్రువీకరణ, అలాగే విద్యా రంగంలో పరీక్షలు, ప్రవేశాల కోసం సజావుగా విద్యార్థి ప్రామాణీకరణ పొందవచ్చు.

అలాగే, ఈ-కామర్స్ %ట% అగ్రిగేటర్లు సురక్షిత లావాదేవీల కోసం సరళీకృత ఈ-కేవైసీ క్రెడిట్ రేటింగ్ %ట% ఆర్థిక సేవలు, రుణాలు, ఆర్థిక ఉత్పత్తుల కోసం సమర్థవంతమైన గుర్తింపు ధ్రువీకరణ పొందవచ్చు.

అలాగే, కార్యాలయ నిర్వహణ అంటే సిబ్బంది హాజరు, హెచ్‌ఆర్ ధ్రువీకరణ ఆధార్ గుడ్ గవర్నెన్స్ ఉపయోగపడుతుంది. ఆధార్ ప్రామాణీకరణ సేవల కోసం దరఖాస్తు చేసుకునే సంస్థలకు కొత్త ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ దశల వారీ మార్గదర్శిగా పని చేస్తుంది.



### పోర్టల్‌లో నమోదు ఇలా..

- ముందుగా అధికారిక పోర్టల్‌ను సందర్శించి, అందులో ఒక సంస్థగా నమోదు చేసుకోవాలి.
- ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ కంపెనీలు, సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చు.
- అనంతరం దరఖాస్తును సమర్పించి, ఆధార్ ప్రామాణీకరణ ఎందుకు అవసరమో వివరాలను అందించాలి.
- సిస్టమ్ నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను ప్రాసెస్ చేస్తుంది.
- అనంతరం ప్రామాణీకరణ సేవలను ఏకీకృతం చేసి సంస్థలు వారి యాప్‌లు, సిస్టమ్ లలో ఆధార్ ప్రామాణీకరణను ఏకీకృతం చేయవచ్చు.
- ఈ పోర్టల్ లాంచ్‌పై ఎంఈఐటీవై కార్యదర్శి ఎస్. కృష్ణన్ మాట్లాడుతూ, ఈ ప్లాట్‌ఫామ్‌తో వేగవంతమైన సుపరిపాలన అందుతుందన్నారు.అలాగే, యూఐడీఏఐ సీఈఓ భువనేష్ కుమార్ మాట్లాడుతూ.. ఆధార్ గుడ్ గవర్నెన్స్ పోర్టల్ ప్రామాణీకరణ అభ్యర్థనల సమర్పణ, ఆమోదాన్ని సులభతరం చేస్తుందని పేర్కొన్నారు.

ఈ పోర్టల్ త్వరలో అందరికీ అందుబాటు లోకి వస్తుంది. అలాగే ఇది ప్రైవేట్ సంస్థలు ఆధార్ ప్రామాణీకరణను కస్టమర్-ఫేసింగ్ యాప్ లలో ఏకీకృతం చేయడానికి అనుమతిస్తుందని వివరించారు..

## హరీష్ రావుపై అక్రమ కేసు కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపుకు మరో సాక్ష్యం

- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం హరీష్ రావుపై మరోసారి అక్రమ కేసు పెట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇప్పటికే హైకోర్టులో విచారణలో ఉన్న ఒకే అంశంపై మళ్లీ బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ (177/2025) నమోదు చేయడం అంటే.. న్యాయవ్యవస్థను అవహేళన చేయడమే కాకుండా, రేవంత్ రెడ్డి ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు నీచ రాజకీయాలకు మరో పరాకాష్ట అని చెప్పాలి.

ఇది పూర్తిగా చట్ట విరుద్ధం, డబుల్ జియోపర్డి. హైకోర్టు ఇచ్చిన రక్షణను తుంగలో తొక్కి, అదే అంశంపై మళ్లీ కేసు పెట్టడం పోలీసుల వైఫల్యానికి, ప్రభుత్వ కుట్రలకు నిదర్శనం.

ప్రత్యర్థులను అణచివేయడానికి, ప్రజాస్వామ్యవాదులను వేధించడానికి పోలీసులను పూర్తిగా రాజకీయ పావులుగా మార్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేస్తోంది.

ఈ కుట్ర రాజకీయాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో సహించదని, ఈ అక్రమాలను హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని స్పష్టం చేస్తున్నా.

హరీష్ రావుపై కేసులు పెట్టి వేధించడమే పరిపాలన అనుకుంటే.. కాంగ్రెస్ పార్టీ భ్రమలో ఉన్నట్లే.

ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన హరీష్ రావును, అక్రమ కేసులతో వేధిస్తే తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోరు.పోలీసులు తమ బాధ్యత మరిచి, అధికార పార్టీ చేతిలో కీలుబొమ్మలుగా మారితే ప్రజలు సహించరు. పోలీసులు



న్యాయాన్ని పరిరక్షించాలి.. ప్రభుత్వానికి బానిసల్లా మారకూడదు. కక్షసాధింపు కేసులను తక్షణమే ఉపసంహరించుకోండి. లేకపోతే ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అసలు చరిత్రను ఎండగడతాం.

# ఉమర్ అలీ షాహ్- మనకో విశ్వకవి

అన్నమయ్య, వేమన, విశ్వనాథ సత్యనారాయణ, గుంటూరు శేషేంద్రశర్మ ఈ మహాకవుల స్థాయిలో తెలుగులో వచ్చిన అంతర్జాతీయస్థాయి కవి ఉమర్ అలీ షాహ్. మనకో విశ్వకవి ఉమర్ అలీ షాహ్.



అంత దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఉమర్ అలీ షాహ్ ప్రభావం ప్రగాఢంగా ఉంది. దీన్నిబట్టి మనం ఉమర్ అలీ షాహ్ స్థాయిని అవగతం చేసుకోవచ్చు. కుహనా లేదా కమ్యూనిస్ట్ తెలుగు సాహిత్య మేధావులు, మతోన్మాదులు, కులోన్మాదులు ఉమర్ అలీ షాహ్ ప్రస్తావన కూడా చెయ్యకపోవడం తెలుగు కవిత్వానికి జరిగిన హాని.

కులం, మతం, ప్రాంతీయత, ముఠాల మయం అయిపోయి భ్రష్టుపట్టాక ఇవాళ తెలుగులో కవిత్వం అన్నది ఉచ్చలమయం కూడా అయిపోయింది. బాధాకరం. ఈ స్థితి నుంచి తెలుగు కవిత్వానికి పునర్నవం రావాలంటే శేషేంద్రశర్మ, అన్నమయ్య, విశ్వనాథ, వేమన తరువాత ఉమర్ అలీ షాహ్ అత్యవసరం.

ఉమర్ అల్ షాహ్ రాసిన కొన్ని విశ్వస్థాయి కవితల్ని నేను ఇంగ్లిష్ లోకి అనువదించి అంతర్జాతీయ వేదికలకు చేర్చాను.

శివారెడ్డి, అఫ్సర్, గోపి వంటి వాళ్లు (ఈ ఘనులు ఉమర్ అలీ షాహ్ గురించి మాటైనా చెప్పినట్టు లేదు)కూడా ప్రముఖ, గొప్ప కవులు అయిపోయిన దుస్థితి నుంచి తెలుగు తెప్పరిల్లాలంటే ఉమర్ అలీ షాహ్ కవిత్వం అవసరం తెలుగుకు ఎంతో ఉంది.

ఆయన్ను స్మరించుకుంటూ లోగడ ఆంధ్రజ్యోతి, వివిధలో మనకో విశ్వకవి శీర్షికతో ఉమర్ అలీ షాహ్ పై నేను రాసిన వ్యాసాన్ని ఇక్కడ అందిస్తున్నాను.

తెలుగులో ఉన్న చాల కొద్దిమంది అంతర్జాతీయస్థాయి కవుల్లో ఉమర్ అలీషాహ్ ఒకరు!

ఉమర్ అలీషాహ్ పిఠాపురానికి చెందిన కవి. ఈయన కాలం 1885-1945. ఈయన రాసిన పద్యాలు, గేయాలు, వచన కవితలతో ఒక సంకలనం ఖండకావ్యములు పేరుతో 1950లో మొదటి ముద్రణగా అచ్చయింది. అటు తరువాత నాలుగో ముద్రణ 2010లో అయింది. 1911 నుంచి 1944 వరకు రాసిన కవితల సంకలనం అది.

గొప్ప కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి గారిపై ఉమర్ అలీ షాహ్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది! "వెడలి పోయెద నీ విశ్వవీధి విడిచి / కడచి పోయెద నక్షత్ర గతులు మీరి / పాటి పోయెదc బైలోక పథములకును / నడచి పోయెద నల గగనాలు దాటి / అధికులో యధములో యెవరైనcగాని భ్రాంతులై నాదు వెంట రావలదు మీరు / భక్తిమై నాదు వెంట రావలదు మీరు..." అని ఉమర్ అలీషాహ్ రాసింది చదివాక కృష్ణశాస్త్రిపై ఆయన ప్రభావం ఉందని తెలిసివస్తోంది. కృష్ణశాస్త్రికి ఉమర్ అలీషాహ్ తో సాన్నిహిత్యం ఉండేది.

"ఆకులో ఆకునై..." అంటూ కృష్ణశాస్త్రి రాసిన కవిత ఉమర్ అలీషాహ్ రాసిన సంశయం అన్న కవితలో కొంతభాగమే! "ఈ మంచు కొండల్లో / ఈ మిట్ట పల్లాల/ ఈ మబ్బు యీ మాపు/ ఈ మాడ్కి నేనుండిపోనా/ ఈ ముసుగులో నే కలిసిపోనా/ ఈ చెట్లు ఈ తీగ/ లీ చేల ఈ పూల /ఈ చిత్ర చిత్రాల/ జూచి నే నాగిపోనా/వేచి నేనై కలిసిపోనా.... ఈ యేరు గాలిలో/ ఈ యడవి వీధుల్లో/ ఈ యాకు పొదల్లో/ నే యొంటిగా నిల్చిపోనా/నే రాయినై కలిసిపోనా..." శిల్పం రీత్యా గమనిస్తే ఈ కవిత నుండే కృష్ణశాస్త్రి ఆకులో ఆకునై వచ్చిందని తెలిసిపోతుంది. ఆకులో ఆకునై కవిత పరిధి కన్నా ఉన్నతమై ఉమర్ అలీషాహ్ కవిత ఒక గొప్ప ముగింపుతో ఉంటుంది. "ఇంక నస్తేయ మేది నాకేటి సిగ్గు ఇంక వ్రతభీతి యేది నాకేటి సిగ్గు" అని నాకేటి సిగ్గు అన్న కవితలో ఉమర్ అలీషాహ్ అంటారు. ఆ మాటలే కృష్ణశాస్త్రి అన్న "నవ్విపోదురుగాక నా కేటి సిగ్గు" మాటలకు మూలం.

"ఆకాశపు టెడారిలో కాళ్లు తెగిన ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి" అని శ్రీశ్రీ అంటే "దర్పకుcడు వచ్చి వంచిన ధనువువలెను/ పాలకడలిలోపలి వెండి పడవవలెను/ ప్రకృతి కన్య త్రావెడు పాన పాత్రవలెను/ నభముపైc దోcచె రెండవనాటి విభుcడు" అని అన్నారు ఉమర్ అలీ షాహ్.

"ఈ ప్రణయ గీత మెందుండి యేగుదెంచు/ ఈ యమృత కంఠ మే వ్యక్తి నెనసి వచ్చు/ ఈ రసాత్మకాక్షర సమాధ్యాయ మెందు/ నణcగియున్నది యెవరి దాస్యమునcగలదు దాస్యశృంఖలాబద్ధ విద్యావధూటి/కేది యీ రీతి స్వాతంత్ర్య మేది సొగసు/ ఏది నా పాట నా గీత మేది కవిత..." అని ఉమర్ అలీ షాహ్ అన్నది తెలిశాక మనకు రవీంద్రనాథ్ ఠాగూర్ గుర్తుకు వస్తారు. రవీంద్రనాథ్ ఠాగూర్ కవితల స్థాయిలో ఉమర్ అలీ షాహ్ గొప్ప కవితలు రాశారు.

ఇవాళ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా చదవబడుతూనూ, గొప్ప కవితలుగానూ పరిగణించబడుతున్న జలాలుద్దీన్ రూమీ, ఖలీల్ జిబ్రాన్ కవితలకు దీటుగా ఉమర్ అలీ షాహ్ కవితలు రాశారు. ఆయనది విశ్వస్థాయి రచనాసంవిధానం. సార్వకాలిక, సార్వజనీన కావ్యరచన ఆయనది.

"ఎంతకాలంబు కన్నీళ్ల నీ విధాన/ కార్చి యెలుగెత్తి యేడ్చి నిన్ గాంచలేక/ జీవములుపుత్తు నో స్వామి చెప్పవేమి?/ ప్రాణములు నిల్పుదునో స్వామి పలుకవేమి?" అనీ, "ఎవరి కెవరు లేరు/ ఎవరి కేదీ రాదు/ చవిలేని ఈ పాట/ చాలించరాదా?" అనీ, "ప్రొద్దు పొడిచే వేళ/ ప్రొద్దు కుంకే వేళ/ వద్దన్న రాగాలు వాలిపోతాయా?" అనీ, "ఊడల్లో ఉయ్యాల/ఊగుచుండే ఊసు/వాడల్లో చెప్పితే/ అర్థమవుతుందా?" అనీ, "అసువులు నోట వచ్చినవి యక్కట నీకయి నిల్చి యుండెనో/ బిసరుహనేత్ర నే చనిన వెన్కను వచ్చిన లాభమేమి నిన్/ కసిమస వీడునే వలపు నన్ గల శక్తి నినున్ దహియింపcగా/ ససియని రాకపోయిన శ్మశాసనమునొద్దకు రాకపోదువే" అనీ, "ప్రాణములు నీదు పాదాల పైని విడిచి/ మట్టినై నీవు త్రొక్కెడి మార్గమందు/ నుండ నూహింతు జీవిత ముందు వఱకు/ నేడ్చుచుందును నిన్ను వీక్షించు కొఱకు" అనీ ఉమర్ అలీ షాహ్ అన్నవి తెలిశాక ఆయన విశ్వకవి అని అవగతమౌతుంది.

"మావారి రక్తంబు/ మావారి కండలు/ మావారి ప్రాణాలు/ ఈ నేల బలివేసి/ ఈ భూమి తెగకోసి/ ఈ పొలములో దోసి/ మేము గడియించి, యిట/ మేము నివసించి/ పండించినాము యీ/ ఎండిపోయిన బీళ్లు ఖండించినాము..." అనీ, "దోర్దండ రక్కసి రాళ్ల/ నిండించితిమి ప్రేమ/ రసవాహినుల..." అనీ కూడా ఉమర్ అలీ షాహ్ అన్నారు.

ఉమర్ అలీ షాహ్ 68 పాదాల ఉత్పలమాలిక రాశారు! కర్ణాటక సంగీతంలోని కీర్తనల కర్తలలా ఉమర్ అలీ షాహ్ కవితల్లో కొన్నిటికి తమ పేరును నామ ముద్రగా వాడారు. పారశీ కవులు ఈ సంప్రదాయాన్ని పాటిస్తారు. దాన్ని తఖల్లుస్ అంటారు. అరబీ, ఫార్సీ , ఉర్దూ భాషల్లో ప్రావీణ్యం ఉన్న ఉమర్ అలీ షాష్ 1916లో ఫార్సీ మస్నవీని తెలుగులోకి అనువదించారు. కవి హాలీ రచనల్ని అనువదించారు. ఇక్బాల్ కవి రాసిన "చీనా అరబ్ హమారా..." రచనను అనువదించారు.

తొలిసారి తెలుగులోకి రుబాయిని తెచ్చిన కవి ఉమర్ అలీ షాహ్. 1923లో ఫార్సీ కవి హాఫిజ్ రుబాయీలు కొన్నిటిని తెలుగులోకి అనువదించారు ఆయన. 1924లో రాయప్రోలు సుబ్బారావు ఉమర్ ఖయ్యాం రుబాయీలను ఫిట్జ్ జెరాల్డ్ ఇంగ్లిష్ అనువాదం నుండి తెలుగులోకి అనువదించారు. ఉమర్ ఖయ్యాం రుబాయీలకన్నా ముందు ఉమర్ అలీషాహ్ ద్వారా హాఫిజ్ రుబాయీలు తెలుగులోకి వచ్చాయి. తెలుగులోకి వచ్చిన తొలి ఫార్సీ రుబాయి: "జయ మీ వెజ్జునిరాక నాడిని పరీక్షన్ జేయు జీసస్సు దు/ ర్జయ దుఃఖాల వేలార్ప కన్నీవులబీ జోస్యంబాడుచుంటిన్ ద డ/ క్షయ తేజస్సున కేనెకా దవసి 'మూసా' వచ్చి యాచించు ని/.శ్చయ మీవీటికి వచ్చువారలు నిరాశన్ వోయిరే యెవ్వరేన్." 1926 లో భారతి పత్రికలో ఉమర్ ఖయ్యాం రుబాయిలను నేరుగా ఫార్సీ నుండి అనువదించి ప్రకటించడం మెదలుపెట్టారు ఉమర్ అలీ షాహ్. 720 ఉమర్ ఖయ్యాం రుబాయిలను అనువదించారు.

మనదేశంలో స్వామి గోవింద తీర్థ తరువాత ఎక్కువ సంఖ్యలో ఉమర్ ఖయ్యాం రుబాయిలను అనువదించినది ఉమర్ అలీ షాహ్. ఉమర్ ఖయ్యాంను అర్థం చేసుకోవడానికి తెలుగులో ఉమర్ అలీ షాహ్ అనువాదాలే సరైనవి. తెలుగులో వచ్చిన ఉమర్ ఖయ్యాం రుబాయిల అనువాదాల్లో ఉమర్ అలీ షాహ్ చేసినదే మేలైనది. తెలుగులో తొలిసారి రుబాయి తరహా రచన అంటే 1, 2, 4 పాదాల్లో కాఫియా (%తీప్త్రుఎవ%) తో రాసిన కవి ఉమర్ అలీ షాహ్. ఉమర్ ఖయ్యాం రుబాయిని రుబాయి పోకడలో ఉమర్ అలీ షాహ్ ఇలా అనువదించారు. "మనుజ కోటిలో దెలివిగా మసలవలయు/ నెల్ల పనులందు శాంతిమై నెసగవలయు/ శ్రవణ నయన జిహ్వేంద్రియ శక్తులెంత/ గలిగియున్నను లేనట్లె మెలగవలయు".

ఉమర్ అలీ షాహ్ "భరతమాత" అన్న జాతీయ కవి. "యోగ సమాధి", "మోక్షసిద్ధి" అంటూ భారతీయతను నింపుకున్న కవి. "జాతీయవిద్య", "జన్మభూమి", "శ్రీరాముడు" అంటూ గొప్పగా రాయడమే కాకుండా దేశమాత దండకాన్ని కూడా రాశారు!

గత వందేళ్లలో శేషేంద్ర శర్మ, విశ్వనాథ సత్యనారాయణలతో పాటు తెలుగులో అంతర్జాతీయస్థాయి కవిత్వం అందించిన వారు ఉమర్ అలీ షాహ్. ప్రస్తుతం ప్రపంచంలో ఏ విధమైన కావ్యరచనా సంవిధానం గొప్పదని ఎక్కువగా చదవబడుతోందో ఆ సరళిలోనూ, ఆ భావపుష్టితోనూ ఉమర్ అలీ షాహ్ కవిత్వం రాశారు.

కవిగా వీరి గుఱించి తెలుగు వాళ్లకు పెద్దగా తెలియరాకపోవడం తెలుగు కవిత్వానికి జరిగిన హాని. ఆరుద్ర తమ సమగ్ర అంధ్ర సాహిత్యచరిత్రలో ఉమర్ అలీ షాహ్ ను ఎందుకు ప్రస్తావించ లేదో? ఇతర సాహితీ చరిత్రకారులు కూడా పెద్దగా ఉమర్ అలీ షాహ్ ప్రస్తావన చెయ్యలేదు. ఈ వ్యాస రచయిత ఇటీవల కొన్ని ఉమర్ అలీ షాహ్ కవితల్ని ఇంగ్లిష్ లోకి అనువదించి అమెరికా, ఫ్రాన్స్ దేశాల వెబ్ పోర్టల్స్ లో ప్రకటించడం జరిగింది. కొన్ని దేశాల వాళ్లు ఉమర్ అలీ షాహ్ కవిత్వం గొప్పగా ఉందని తెలియజేశారు. ఉమర్ అలీ షాహ్ వంటి ఒక గొప్ప తెలుగు కవి తెలుగువాళ్లకు అంతగా తెలియకపోవడం బాధాకరం.

తెలుగు అధ్యాపకులూ, పరిశోధకులూ ఉమర్ అలీ షాహ్ కవిత్వంపై దృష్టి పెట్టి ప్రస్తుత, భవిష్యత్ తరాల వారికి ఆయన కవిత్వాన్ని ఒంటబట్టించాల్సిన అవసరం ఉంది.

ఆ వాదం, ఈ వాదం అంటూ ఆ అత్వం, ఈ అత్వం అంటూ, గత కొన్ని దశాబ్దులుగా తెలుగు కవిత్వం చెల్లాచెదురైపోయింది.ఈ పరిస్థితిలో ఉమర్ అలీ షాహ్ గారి కవిత్వం తెలుగుకు ఎంతో అవసరం.

మన తెలుగులో వచ్చిన గొప్ప కవిత్వానికి మనం పాఠకులమవాల్సిన అవసరం ఉంది. గొప్ప కవిత్వానికీ, అంతర్జాతీయ స్థాయి కవిత్వానికీ అలవాటుపడాల్సిన క్రమంలో భాగంగా ఉన్నపళాన మనం ఉమర్ అలీ షాహ్ కవిత్వానికి మాలిమి అవాల్సిన అవసరం ఉంది. ఉదాత్తమైన ఉమర్ అలీ షాహ్ కవిత్వానికి ఇకనైనా ఉన్నతమైన స్థానం రావాల్సిన అవసరం ఉంది.



- రోచిష్మాన్
9444012279

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, మార్చి 2025

## ఈ ఏడాది గట్టిగానే ఎండలు!

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో ఈ నెల నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు, ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం, ఈ నెల నుంచి మే వరకు శ్రీసత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఎండీ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎం.డి రోణంకి కూర్మనాథ్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంకా, తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం. మార్చిలో ఉత్తరాంధ్రలో ఎండ ప్రభావం ఎక్కవగా ఉంటుంది. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు వీలైనంత వరకు ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలి. ప్రాణ నష్టం జరగకుండా చర్యలు

ఎండలపై సమాచారానికి విపత్తుల సంస్థ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101, ప్రజలకు ఎప్పటికప్పుడూ వడగాల్పుల హెచ్చరిక సందేశాలు అందజేస్తామన్నారు. తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.



## 'ఇంగ్లీష్' కోసం తెలుగు భాషను నాశనం చేసిన వైసీపీ!

- మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, మహానాడు:** రాబోయే ఐదేళ్ల కాలంలో ఏ రకమైన అభివృద్ధి చేయనున్నామో తెలిపేలా రూపొందిందించిన సమగ్ర బడ్జెట్ 2025-26 అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని తన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దుర్గేష్ రాష్ట్ర బడ్జెట్ పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పర్యాటక రంగానికి ఇతోధిక సాయం అందించేలా బడ్జెట్ ఉందన్నారు. తెలుగు భాషా అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. కేవలం ఇంగ్లీష్ మీడియం మాత్రమే ఉండాలని గత ప్రభుత్వం తెలుగు భాషను నాశనం చేసిందన్నారు. దానికి భిన్నంగా తెలుగు భాషను పాఠశాల, కళాశాల విద్యలో ఉండేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

తెలుగు భాషా వికాసాన్ని కలిగించేందుకు వీలుగా నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. వినాశనానికి, పతనానికి ఆనవాళు ్లగా గత ప్రభుత్వ బడ్జెట్ నిలిస్తే అభివృద్ధి, పురోగతి అంశాలతో రూపొందించిన సమగ్ర బడ్జెట్ ఇది అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పోకడలను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో గ్రీన్ ఎనర్జీ, డ్రోన్ ల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలతో కొత్త పుంతలు తొక్కే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం బాగుందన్నారు.

రైతుకు లాభసాటిగా, ప్రత్యేకించి కౌలు రైతుకు రక్షణ కలిగించే విధంగా రూపొందించిన బడ్జెట్‌గా అభివర్ణిస్తూ అన్ని విభాగాల్లో అద్భు తంగా రూపొందించిన బడ్జెట్ అని కొనియాడారు. 2025-26 బడ్జెట్



ప్రజా మోదంగా, సర్వజన రంజకంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ తో రాబోయే రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని మంత్రి కందుల దుర్గేష్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో బడులు తెరిచే నాటి నుండి తల్లికి వందనం స్కీమ్ అమలు చేస్తామని, కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తింపజేస్తామన్నారు.

## పెదపాలపర్రు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యానికి భరోసా

- ఉత్సాహభరిత వాతావరణంలో 1987 పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**ముదినేపల్లి:** గ్రామం అభవృద్ధికి అండదండలు అందిస్తామని పెదపాలపర్రు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు ముందుకు వచ్చారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలోని ఈదర శోభనాద్రి చౌదరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1987 సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థులు సమావేశం అయ్యారు. అడిపాడారు. కబుర్లతో కాలక్షేపం చేశారు.

అనాడు తరగతిలో చేసిన అల్లర్లను నెమరవేసుకున్నారు. ఇప్పుడు ఏవరు ఏస్థాయిలో ఉన్నారన్న దానిపై చర్చించారు. నాటి పదవతరగతి బృందంలోని వారు అన్ని విధాలా సౌకర్యవంతమైన జీవనం గడిపేందుకు పరస్పరం సహకరించుకోవాలని భావించారు. పాఠశాల బాగోగులు చర్చించారు. అక్కడ వసతుల కల్పన పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకపోవటంతో, తమ వంతుగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్ణయించారు.

రక్షిత మంచినీటి సరఫరా పథకం సక్రమంగా పనిచేయకపోవటం, బస్సు షెల్టర్ పునర్ నిర్మాణం, జాతీయ రహదారి వెంబడి మెక్కలు పెంచటం, నిరుపేద విద్యార్థులకు అర్థిక సాయం వంటివి చర్చకు వచ్చాయి. పూర్వ విద్యార్థి బొప్పన నాగభూషణం మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘంతో కలిసి పనిచేయటానికి తమ ఆద్వర్యంలోని బొప్పన బాబురావు ట్రస్ట్ సిద్దంగా ఉందని, వ్యయం విషయంలో వెనుకాడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

గ్రామఅభివృద్ధిలో భాగస్వాములు అయ్యే విషయంలో ఈదర సీతారామయ్య చొరవ తీసుకోవాలని గ్రామ బాద్యులతో సంప్రదింపులు




జరిపి ఏ కార్యక్రమం చేపట్టాలన్న దానిని నిర్ణయించాలని ఈ భేటీ తీర్మానించింది. సీతారామయ్య ఇప్పటికే గ్రామంలో పలువురు నిరుపేద విద్యార్థులకు ఫీజులు చెల్లింపు, పుస్తకాల పంపిణీ వంటివి చేపడుతుండగా, సమావేశం అభినందనలు తెలిపింది.

విదేశాలలో స్థిరపడిన నెక్కంటి వెంకట చౌదరి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులలో అమెరికా ప్రయాణం శ్రేయస్కరం కాదని, అయితే పూర్తి స్థాయి డాక్యుమెంటేషన్ తో వచ్చే వారికి ఇబ్బందులు లేవని వివరించారు. కార్యక్రమంలో బొప్పన శ్రీనివాస్, రామ్ మెహన్, వేణు గోపాల్, నాగేంద్రబాబు, సంకురాత్రి శ్రీను, జగన్నాధం, బొప్పన రవికుమార్, ఉమ, ఉష, నాగలక్ష్మి, లక్ష్మి రాణి, రమ, శ్రీదేవి, పద్మ, రంగనాయకమ్మ, లక్ష్మి కుమారి, సుశీల తదితరులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

07

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 02, మార్చి 2025 ‖




దర్శి మండలం, కొత్తపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

## హర్యానాలో టెన్త్ పరీక్షల పేపర్ లీక్

- 25 మంది పోలీసులు సస్పెండ్..

**హర్యానా:** హర్యానా ప్రభుత్వం శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. టెన్త్ పరీక్షల పేపర్ లీక్ అయ్యాయి. దీంతో, నలుగురు డీఎస్పీల సహా 25 మంది పోలీసుల సస్పెండ్ చేసింది. అంతే కాకుండా, ఐదుగురు ఇన్విజిలేటర్లను సైతం ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ లీక్ కేసును ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ తీవ్రంగా పరిగణించారు. ప్రాథమిక దర్యాప్తులో 25 మంది పోలీసు అధికారులు దోషులుగా తేలిందని సీఎం అన్నారు.

# సముద్రంలో ఇంజనీరింగ్ అద్భుతం

- తేలియాడే రహదారి

(చారి)

సముద్రంలో నిర్మించిన 182 కిలోమీటర్ల (113 మైళ్లు) పొడవైన ఈ రహదారి ఒక ఇంజనీరింగ్ అద్భుతం.. దీన్ని తేలియాడే రహదారి (ఫ్లోటింగ్ హైవే) అని పిలుస్తారు. నీలి రంగు సముద్రంలో తేలియాడే ఈ రహదారి అమెరికాలోని ఫ్లోరిడా స్థితిగతుల్ని మార్చేసింది.

మయామి నుంచి ఫ్లోరిడా లోని కీవెస్ట్ ద్వీపానికి ప్రయాణించడం ఒకప్పుడు పెద్ద ప్రహసనంగా ఉండేది. ఇప్పుడది సులభంగా మారింది. 20వ శతాబ్దపు తొలి నాళ్లలో ఈ మార్గంలో ప్రయాణించడానికి పడవలే దిక్కు. కూడా సముద్రం లోని ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఒక రోజంతా పడవ ప్రయాణం చేయాల్సి వచ్చేది.

కానీ, ఈ ఇంజనీరింగ్ అద్భుతం కష్టాలను దూరం చేసింది. ఈ ఓవర్సీస్ హైవే ఫ్లోరిడా లోని ప్రధాన భూభాగం దక్షిణ కొన నుంచి 44 ద్వీపాల మీదుగా 42 వంతెనలపై సముద్రంలో 113 మైళ్ల దూరం విస్తరించింది. అంటే హైదరాబాద్ లోని నాంపల్లి నుంచి విజయవాడ మార్గంలో కోదాడ వరకు ఎంత దూరం ఉంటుందో అంత అన్నమాట..

దూర దృష్టి గల డెవలపర్ హెన్రీ మోరిసన్ ఫ్లాగ్లర్ అద్భుత సృష్టి ఈ ఓవర్సీస్ హైవే. హెన్రీ మోరిసన్‌కు 'ది ఫాదర్ ఆఫ్ మోడ్రన్ ఫ్లోరిడా" అనే పేరుంది. ఓవర్సీస్ హైవే నిజానికి "ఓవర్-సీ రైల్ రోడ్"గా ప్రారంభమైంది.

1912లో ఈ రైలు మార్గం పూర్తయినప్పుడు, దీన్ని ప్రపంచం లోని ఎనిమిదో వింతగా పిలిచారు. మయామి నుంచి కీవెస్ట్‌కు ఈ మార్గాన ప్రయాణించిన తొలి రైలులో, అప్పటికే 82 ఏళ్ల వయస్సున్న ఫ్లాగ్లర్ ప్రయాణించారు. ఈ సందర్భంగా తన స్నేహితుడితో "ఇక ఇప్పుడు నేను సంతోషంగా చనిపోతాను. నా కల నెరవేరింది" అని చెప్పారు.

1935 వరకు రైల్ రోడ్ పని చేసింది. శతాబ్దం లోనే అత్యంత ఘోరమైనదిగా పిలిచే ఒక తుపాను కారణంగా కొన్ని మైళ్ల దూరం వరకు ఈ రైల్వే ట్రాక్‌లు తుడిచి పెట్టుకు పోయాయి.

ఈ ట్రాక్ లను పునర్నిర్మించడానికి బదులుగా, ఫ్లాగ్లర్ మాస్టర్



వర్క్‌కు అమెరికన్లు పునర్జన్మను ఇచ్చారు. అది అమెరికన్లు ఆటోమొబైల్స్ వైపు మళ్లుతున్న తరుణం. ఆటోమొబైల్స్‌కు అనుగుణంగా ప్రపంచం లోనే అతి పొడవైన ఓవర్ వాటర్ రోడ్లను నిర్మించాలని అమెరికా ప్రభుత్వం భావించింది.

ఈ మేరకు, గంటకు 200 మైళ్ల వేగంతో వీచే గాలులను తట్టుకోగలిగేలా నీళ్ల మీద ఫ్లాగ్లర్ నిర్మించిన వంతెనల మీదనే ఈ పొడవైన రహదారి నిర్మాణాన్ని అమెరికా ప్రభుత్వం ప్రారంభించింది.

రైల్వే ట్రాక్‌లను కార్లు తిరిగేందుకు వీలుగా రహదారుల్లాగా మార్చేశారు. కొత్తగా రూపొందించిన ఈ ఓవర్సీస్ హైవే సుదూరం లోని ఫ్లోరిడా కీస్‌ను పర్యాటక కేంద్రంగా మార్చింది.



చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం చేరుకుని తిరుగు పయనమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు



## విద్యార్థులకు ఒత్తిడి లేకుండా విద్యను అందించండి

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** స్కూల్స్‌లో చదివే విద్యార్థులు ఆనందంగా చదువుకోవాలి కానీ, ఒత్తిడితో కాదనీ, అందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి సహకరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. శనివారం గుంటూరు యస్.వి.యన్ కాలనీలో చిన్మయ్య విద్యాలయం స్కూల్ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరం అని, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారని, తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకోని, విద్యతో పాటు నైపుణ్యాను పెంచుకోవాలని, ఎమ్మెల్యే మాధవి సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.

## పేదలకు అంబులెన్స్ సేవలు అభినందనీయం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** దర్శి పట్టణం, అద్దంకి రోడ్డులోని శ్రీ పద్మావతి కల్యాణ మండపం పక్కన పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత అంబులెన్స్ సేవలు శనివారం మొదలయ్యాయి. ఈ కార్యక్రమాన్ని దర్శి



నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎంతో ప్రయోజనాన్ని ఇచ్చే అంబులెన్స్ ను అందించే దాతృత్వం అందరికీ ఆదర్శం. ఇలాంటి దాతృత్వం గల సంస్థలను, వ్యక్తులను ఈ సందర్భంగా గౌరవించు కోవాలి. సంపాదన ధ్యేయంగా ఉన్న ఈ కాలంలో ప్రజల కోసం, తన గ్రామం కోసం, చుట్టూ ఉన్న తన వారి కోసం ఏదో చేయాలన్న ఒక మంచి సంకల్పంతో దర్శి ప్రజలకు ఉచిత అంబులెన్స్ ను అందించిన ట్రస్ట్ అధినేత మంచినేని శ్రీనివాస రావు - మాధవిలను ఆదర్శంగా నిలిచారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటిరెడ్డి, ఎస్.ఐ మురళి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది మంది ప్రాణాలు పోవడానికి రేవంత్ ప్రభుత్వమే కారణం

- కార్మిక శాఖకు మంత్రి లేకపోవడం దురదృష్టకరం
- బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్

**హైదరాబాద్:** ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ లో ఎనిమిది మంది ప్రాణాలు పోవడానికి రేవంత్ ప్రభుత్వమే కారణం. ఇలాంటి టన్నెల్ పనులు జరిగేటప్పుడు కార్మికుల కోసం అనేక భద్రతా చర్యలు తీసుకోవాలి. కార్మికులకు కనీసం ఆక్సిజన్ అందేలా కూడా అక్కడ చర్యలు చేపట్టలేదు. మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమం పట్టడం లేదు.

చాలా మంది కార్మికులు సరైన వేతనాలు అందక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అసంఘటిత కార్మికుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. కార్మిక విభాగం అధికారులు అసలు పని చేయడం లేదు. ఆటో కార్మికులకు సాలీనా పన్నెండు వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పి చేయడం లేదు. వెంటనే కార్మికుల సంక్షేమం గురించి చర్యలు చేపట్టాలి. ఎస్ ఎల్ బి సీ టన్నెల్ ఘటన నేపథ్యం లో కార్మికుల ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.




రేవంత్ రెడ్డి కి కార్మికులంటేనే చిన్న చూపు: బీ ఆర్ టీ యూ ప్రధాన కార్యదర్శి మారయ్య

కార్మిక శాఖకు మంత్రి లేక పోవడం దురదృష్టకరం: కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ నారాయణ

సీఎం రేవంత్ రెడ్డి కార్మికుల పట్ల మూర?గా వ్యవహరిస్తున్నాడు. కార్మిక శాఖకు మంత్రి లేక పోవడం దురదృష్టకరం. రేవంత్ రెడ్డి వెంటనే కార్మిక శాఖ ను వేరే వాళ్లకు అప్పగించాలి. కార్మికులకు ఎన్నో నెలలు గడుస్తున్నా జీతాలు చాలా సంస్థల్లో రావడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం.. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

కేసీఆర్ హాయం లో కార్మికుల సమస్యల పట్ల సానుకూల దృక్పథం ఉండేది. రేవంత్ రెడ్డి కి కార్మికులంటేనే చిన్న చూపు. రేవంత్ నిర్లక్ష్యం తోనే టన్నెల్ లో కార్మికులు మరణించారు. కార్మికులకు భద్రతా చర్యలు కల్పించడం లో రేవంత్ రెడ్డి విఫలమయ్యారు. తక్షణమే కార్మిక శాఖ కు ఫుల్ టైం మంత్రిని నియమించాలి.

- మందకృష్ణ ఎస్సీ వర్గీకరణ ను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం ?
- కృష్ణ మాదిగ ఉద్యమానికి వెన్ను దన్నుగా ఉన్న నన్ను అవమానించారు
- మూడుసార్లు పోటీ చేసిన గాని డిపాజిట్ రాలేదు
- అసలైన మాదిగలు నీ వెంబడి లేరు
- జస్టిస్ షమీమ్ అక్తర్ శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరణ పూర్తి చేశారు
- ఎస్సీ వర్గీకరణ అమరవీరుల త్యాగ ఫలితమే
- మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు




# మందకృష్ణ బొమ్మ మాత్రమే

**హైదరాబాద్:** మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా మాదిగ, మాదిగ అనుబంద కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, పిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్యతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ ...ఎస్సీ వర్గీకరణ కు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలియజేశారు. జస్టిస్ షమీమ్ అక్తర్ శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరణ పూర్తి చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ ఒక్క కులానికి నష్టం జరగడం లేదన్నారు. మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ ను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

గత 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, ఎస్సీ వర్గీకరణ అమరవీరుల త్యాగ ఫలితమేనని...ఈ ఘనత అమరవీరులకే దక్కుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మందకృష్ణ మాదిగ పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నారని మోత్కుపల్లి ఆరోపించారు. వర్గీకరణ జరిగిన తర్వాత మందకృష్ణ మాదిగ వారం రోజులు అడ్రస్ లేకుండా పోయాడన్నారు. ఒక అన్నగా పలుమార్లు ఫోన్ చేసిన స్పందించడం లేదన్నారు. 30 ఏళ్లుగా కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి వెన్ను దన్నుగా ఉన్న తనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు..మాదిగ అమరవీరులను మందకృష్ణ మాదిగ పరామర్శించిన పాపాన పోలేదన్నారు.

ఇప్పటికే మాదిగ జాతి చాలా నష్టపోయిందన్నారు . మాదిగ జాతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సాధ్యం కాదన్నారు.

కేవలం నువ్వు బొమ్మ మాత్రమే.. మూడుసార్లు పోటీ చేసిన గాని డిపాజిట్ రాలేదన్నారు. అసలైన మాదిగలు నీ వెంబడి లేరని మాజీ మంత్రి మోత్కుపల్లి మందకృష్ణ మాదిగ పై ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికైనా మందకృష్ణ మాదిగ తన వైఖరిని మార్చుకోవాలని హితువు పలికారు. మాదిగ, మాదిగ ఉపకులాలు ప్రభుత్వం చేస్తున్న వర్గీకరణకు పూర్తిగా అండగా ఉండాలని మోత్కుపల్లి కోరారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహపై మందకృష్ణ మాదిగ చేస్తున్న వ్యక్తిగతంగా విమర్శలపై మాజీ మంత్రి మోత్కుపల్లి తిప్పి కొట్టారు. మాదిగలకు రెండు మంత్రి పదవుల అంశంపై మందకృష్ణ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయమన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మాదిగ, మాదిగ అనుబంధ కులాలలో పెరుగుతాయన్నారు.

ఇప్పటికైనా మందకృష్ణ మాదిగ నోరు మూసుకుంటే మంచిదన్నారు. మాదిగలు ఎవరు మంద కృష్ణ మాదిగ మాటలను నమ్మాల్సిన అవసరం లేదన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకునేందుకు త్వరలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి మాదిగ, మాదిగ అమరవీరుల కుటుంబాలకు నిధులు అందజేస్తామన్నారు. అమర వీరుల కుటుంబాలకు మాదిగ మేధావులు, ఉద్యోగులు, సాయం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య మాట్లాడుతూ.. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, మాదిగ అమరవీరుల త్యాగాల వల్ల ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. మాదిగ అమర వీరుల కుటుంబాలకు ఐక్యవేదిక తరపున అండగా ఉంటామన్నారు. అమరవీరుల కుటుంబాలను మందకృష్ణ మాదిగ ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ కు మందకృష్ణ మాదిగ సహకరించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ వల్ల మాదిగ, మాదిగ అనుబంధ కులాలలో విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో ప్రొఫెసర్ మల్లేశం, ముంజగల విజయ్ కుమార్ మాదిగ, ఇటుక రాజు మాదిగ, కనకరాజు మాదిగ, మేరీ మాదిగ , చింత స్వామి మాదిగ లు పాల్గొన్నారు.

# విద్యార్థులారా.. విజయోస్తు!

- ఆత్మవిశ్వాసమే.. మీ విజయం
- మానసిక ఒత్తిడిని జయించండి.. మంచి ఫలితాలు పొందండి
- పేదరికంతో ఏ ఒక్కరు చదువు ఆప కూడదు
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- పేద విద్యార్థులకు అండగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్
- టెన్త్ విద్యార్థులకు పెన్నులు,స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్

**రామచంద్రపురం:** విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెన్త్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం, ఆందోళన తగ్గించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి విద్యార్థుల విజయం కోరుతూ సంకల్ప్ - 2025 పేరుతో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మోటివేషన్ సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులు పరీక్షలు అనే భయాన్ని విడనాడి మానసిక ప్రశాంతతను పొందడం ద్వారా, ఉన్నత ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ చదువుకోలేని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంను మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు. ఇప్పటికే 18 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివిస్తున్నారని ఫౌండేషన్ సేవలను కొనియాడారు.

మంచి ఉత్తీర్ణత శాతం సాధించిన పేద విద్యార్థులను తాను చదివిస్తానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పదో తరగతి విద్యలో వచ్చిన మార్కులు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని, పరీక్షల పట్ల భయాందోళనలు వీడి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. రామచంద్రపురం నియోజవర్గంలో టెన్త్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విజేతలకు లాప్టాప్ లు బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు.

తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటిదాకా 9 జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించమన్నారు. అలాగే డీఎస్సీ ఉచిత కోచింగ్ నిర్వహించి పేద విద్యార్థుల్లో నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో తమ



ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తున్నామన్నారు.

ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డి.సాయిశ్రీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న సందేహాలు నివృత్తి చేశారు. అనుకూల ఆలోచనలు, మానసిక ప్రశాంతత, యోగ ధ్యానం, ప్రణాళిక బద్దంగా చదువుకోవాలని పలు సూచనలు చేశారు.

అనంతరం విద్యార్థుల విజయం కోరుతూ అయినవిల్లి వినాయకుడి గుడిలో పూజలు చేసిన పెన్నులు, స్టడీ మెటీరియల్ ను, మంత్రి సుభాష్, ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఈవో రామ్ లక్ష్మణ్ మూర్తి, ఎంఈఓ లు తాడి వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, నాయుడు మాస్టర్, రాంబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 02, మార్చి 2025 |




















చిత్తూరు జిల్లా, జీడీనెల్లూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.
లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందించిన సీఎం. అనంతరం రైతులకు సూక్ష్మసేద్యం పరికరాలు అందించారు.






















జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, మార్చి 2025 ||





## 'అఖండ 2: తాండవం'- హిమాలయాల్లో రెక్కీ చేస్తున్న బోయపాటి

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండవం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్ ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఈ సన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయి. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు.



## 'కన్నప్ప' సెకండ్ టీజర్

శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను ఆధారంగా చేసుకుని విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

ఈ చిత్రంలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని ఒక్కో షాట్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అన్నీ కూడా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విష్ణు చేసిన యాక్షన్ సీక్వెన్స్, శివపార్వతులుగా అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కనిపించిన తీరు.. టీజర్ చివర్లో రుద్రుడిగా ప్రభాస్ ఎంట్రీ.. ఆ క్లోజప్ షాట్స్‌కు అభిమానులతో పాటుగా, సినీ లవర్స్ అంతా ఫిదా అయ్యేలా ఉంది. ఈ రెండో టీజర్‌తో కన్నప్ప మీద అంచనాలు మరింతగా పెరిగాయి.

## రామాయణాకు ఆస్కార్!

నితేష్ తివారీ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రామాయణం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. రామయణ పేరుతో రూపొందుతున్న ఈ సినిమా గురించి చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా ఎంగో గొప్పగా చెప్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా రామాయణం గొప్పతనం తెలియాలనే టార్గెట్ తోనే రామాయణ ను రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు. రామాయణకు ఆస్కార్ వస్తుందా అని నమిత్‌కు ఎదురైన ప్రశ్నకు ఆయన స్పందించారు. విజువల్స్ కీలకంగా ఉండనున్న ఈ సినిమా కచ్చితంగా ఆస్కార్ సాధించగలదనే నమ్మకం తనకుందని, ఇంకా చెప్పాలంటే ఒక సినిమా విజయమనేది మన మీదే ఆధారపడి ఉంటుందని ఆయన అంటున్నారు. సినిమాను మనం ఏ రేంజ్ లో ప్రమోట్ చేస్తామనే దానిపైనే సక్సెస్ డిపెండ్ అవుతుందని, సినిమాకు ప్రమోషన్స్ చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. గోవిందా భార్య! మొన్నామధ్య ఏ స్టార్ హీరో రామాయణం కథను తీస్తే ఆ సినిమా విమర్శల పాలైందని, దాన్ని దృష్టిలో పెట్టుకునే రామాయణ విషయంలో తామెన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఆయన వెల్లడించారు. రామాయణం లాంటి కథను తెరకెక్కించే అవకాశం అందరికీ రాదని, అందుకే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా దీన్ని జాగ్రత్తగా రూపొందిస్తున్నట్టు నమిత్ తెలిపారు. దేశం గర్వించేలా తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా అందరూ సెలబ్రేట్ చేసుకోవాలని, హాలీవుడ్ మూవీ ఓపెన్ హైమర్ కు ఎలాంటి గుర్తింపు దక్కిందో అలాంటి గుర్తింపే ఈ రామాయణకు కూడా రావాలని, ఈ సినిమాను నిర్మించే ఛాన్స్ దక్కడమే తన అదృష్టంగా భావిస్తున్నానని, ఈ మూవీతో హిస్టరీ క్రియేట్ చేయగలమని ధీమా వ్యక్తం చేశారు నిర్మాత నమిత్. ఇండియన్ సినిమాల్లో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రాముడుగా రణ్‌బీర్ కపూర్ కనిపించనుండగా, సీతగా సాయి పల్లవి నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో యశ్ రావణాసురుడి పాత్రలో, సన్నీ డియోల్ హనుమంతుడిగా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ నటించనున్నట్టు సమాచారం.



## 'మే'లో మూడు భారీ సినిమాలు

2025లో అప్పుడే రెండు నెలలు కంప్లీట్ అయిపోయాయి. అయితే ఇప్పటి వరకు అనేక సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. కొన్ని హిట్స్ గా మారాయి. మరికొన్ని అంచనాలకు మించి రాణించాయి. ఇంకొన్ని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టాయి. అయితే ఎప్పటిలానే పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అయితే మార్చిలో వివిధ సినిమాలు ప్రేక్షకుల



ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. కిరణ్ అబ్బవరం దిల్ రూబా సహా అనేక చిత్రాలు రిలీజ్ కానున్నాయి. బాక్సాఫీస్ వద్ద తమ లక్ ను టెస్ట్ చేసుకోనున్నాయి. అదే సమయంలో ఇప్పుడు మే నెలలో విడుదల కాబోయే సినిమాల కోసం జోరుగా చర్చ సాగుతోంది. నేచురల్ స్టార్ నాని.. హిట్ 3 మూవీతో మే నెలను స్టార్ట్ చేయనున్నారు. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో నాని అర్జున్ సర్కార్ గా పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. రీసెంట్ గా వచ్చిన టీజర్ కు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. భారీ బజ్ క్రియేట్ చేసింది. హిట్ ఫ్రాంచైజీలో మూడో సినిమాగా వస్తుండడం, ఇప్పటికే స్ట్రాంగ్ ఫ్యాన్ బేస్ ఉండటంతో.. హిట్ 3 విజయం సాధిస్తుందని అంటున్నారు. హిట్ 3 రిలీజ్ కాబోయే మే1న కోలీవుడ్ స్టార్ హీరో సూర్య రెట్రోతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాపై మంచి హోప్స్ పెట్టుకున్నారు.

గోవిందా భార్య! రీసెంట్ గా కంగువా ఫ్లాప్ అవ్వడంతో సూర్య.. ఈ మూవీతో హిట్ కొడతారని అంతా అంచనా వేస్తున్నారు. వింటేజ్ యాక్షన్ నేపథ్య చిత్రంగా మూవీ ఉండనుందని టాక్. మే నెలాఖరులో 30వ తేదీన విజయ్ దేవరకొండ కింగ్ డమ్ విడుదల కానుంది. సినిమాలో విజయ్.. కొత్త అవతార్ లో కనిపించనున్నట్టు ఇప్పటికే క్లారిటీ వచ్చింది. టీజర్ లో విజయ్ పోలీస్ గెటప్ లో ఓ రేంజ్ లో కనిపించడం, బ్యాక్ డ్రాప్ సీరియస్ అండ్ ఇంట్రెస్టింగ్ గా ఉండడంతో ఆడియన్స్ లో సినిమాపై ఆసక్తి పెరిగింది. విజయ్ నుంచి స్పెషల్ కంటెంట్ వస్తుందని అంతా అంచనా వేస్తున్నారు. ఏదేమైనా మేలో మూడు భారీ హైప్ ఉన్న సినిమాలు రిలీజ్ కానున్నాయి.



## "దిల్ రూబా" లిరికల్ సాంగ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "దిల్ రూబా" నుంచి మోస్ట్ అవేటెడ్ సాంగ్ 'కన్నా నీ..' రిలీజ్ చేశారు. 'కన్నా నీ..' పాటను టాలెంటెడ్ మ్యుజీషియన్ సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్ తో కంపోజ్ చేశారు. భాస్కరభట్ల హార్ట్ టచింగ్ లిరిక్స్ అందించగా..సత్యప్రకాష్, మాళవిక సుందర్ మళ్లీ మళ్లీ వినేలా పాడారు. 'కన్నా నీ..' పాట ఎలా ఉందో చూస్తే – ' కన్నా నీ ప్రేమ సంద్రమే, నేను నీ తీరమే, కన్నా నువ్వు నా ప్రాణమే, నేను నీ దేహమే, అలలుగా తాకగానే, కరిగిపోనా నీలో, ప్రళయమై తాండవిస్తే, అలజడే నాలో ..' అంటూ గుండె లయనే అక్షరాలుగా మార్చిన లవ్ వైబ్రేషన్ తో సాగుతుందీ పాట.



## మార్చి 21న థ్రిల్లర్ షణ్ముఖ



తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంది. తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతున్న డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు షణ్ముగం సాప్పని మాట్లాడుతూ '' ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది కనిపిస్తాడు. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అందరూ ఫ్యామిలీతో చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144